



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

## తెలంగాణ



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | ఆదివారం 20, జులై 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-





# ప్రభుత్వానికి కులగణన సర్వే నివేదిక..

- ముఖ్యమంత్రి చేతికి 300పేజీల నివేదిక
- మంత్రివర్గంలో చర్చించి తదుపరి నిర్ణయాలు..

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే – 2024పై ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ తమ అధ్యయన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ సర్వే పూర్తి శాస్త్రీయంగా, విశ్వసనీయంగా కొనసాగించబడిందని కమిటీ అభిప్రాయపడింది. దేశానికి రోల్ మోడల్ గా నిలిచే సర్వేగా ఇది చారిత్రాత్మకంగా నిలుస్తుందని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఎడిటర్ డా॥అనిల్ కుమార్

### సర్వే ఫలితాలు - రాష్ట్రంలో జనాభా కుల రీతిగా

**జనాభా కుల వర్గాల విభజన**

| | |
|---|---|
| ఎస్సీలు: | 61,91,294 (17.42%) |
| ఎస్టీలు: | 37,08,408 (10.43%) |
| బీసీలు: | 2,00,37,668 (56.36%) |
| ఇతరులు: | 56,13,389 (15.89%) |

## ఆదాయ వనరుల సమీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ..

- ఆర్థిక వృద్ధి, పర్యావరణ పరిరక్షణపై చర్చ..
- కాలుష్య నియంత్రణకు ప్రాధాన్యత
- సామాన్యులకు అందుబాటులో గృహాలు
- ఆదాయ వనరుల సమీకరణపై సమీక్ష
- డిప్యూటీ సీఎం భట్టి అధ్యక్షతన సమావేశం

అక్షర విజేత, హైదరాబాద్:

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సబ్–కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఆర్థిక వృద్ధి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ముఖ్య అంశాలపై చర్చించారు.

**కాలుష్య నియంత్రణకు ప్రాధాన్యత**

హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ తరలింపునకు సంబంధించి స్పష్టమైన విధివిధానాలు, కాలపట్టికను తక్షణమే రూపొందించాలని సూచించారు. పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం,






## లైంగిక వేధింపులు బాలికలను నిరుత్సాహపరుస్తున్నాయి

**ప్రియాంక గాంధీ**

అక్షర విజేత,ఢిల్లీ:

నోయిడాలోని వైద్య విద్యార్థి ఆత్మహత్యపై ప్రియాంక గాంధీ స్పందించారు. లైంగిక వేధింపులతో దేశవ్యాప్తంగా బాలికలను చదువుల్లో నిరుత్సాహపరుస్తున్నారని ఆమె ఆవేదన వక్తం చేశారు. ఒడిశాలో బలవంతంగా బీఈడీ విద్యార్థి సూసైడ్ చేసుకునేలా చేశారని, అదే తరహాలో ఘటన నోయిడాలోని శారద యూనివర్సిటీలో చోటుచేసుకుందని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు.

## అధ్యాపకుల వేధింపులకు నోయిడాలో మరో విద్యార్థి బలి




## వచ్చే ఏడాది కాజీపేట ఆర్ఎంయూ ప్రారంభం



- కోచ్‌లు, ఇంజిన్‌లు, మెట్రో రైళ్ల తయారీ
- కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్విని వైష్ణవ్
- ప్రాజెక్టు నిర్మాణంతో కల సాకారం

కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డి



## కృష్ణమ్మ పరవళ్లు.. జూరాలకు భారీ వరద

# ప్రభుత్వానికి కులగణన సర్వే నివేదిక..

**ముఖ్యమంత్రి చేతికి 300 పేజీల నివేదిక**

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీహెచ్ఆర్డీ) లో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణుల కమిటీ సభ్యులు 300 పేజీల నివేదికను అందజేసింది.

**మంత్రివర్గంలో చర్చించి తదుపరి నిర్ణయాలు..**

నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని సూచనలను మంత్రివర్గంలో చర్చించి తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయానికి ఈ సర్వే దోహదం చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పట్టణ, గ్రామీణ వ్యత్యాసాలు, వాటి కారణాలను విశ్లేషించి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని కమిటీని కోరారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావుతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**నిపుణుల కమిటీ సభ్యులు**

వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

**సర్వే ఫలితాలు – రాష్ట్రంలో జనాభా కుల రీతిగా**

**జనాభా కుల వర్గాల విభజన**

ఎస్సీలు: 61,91,294 (17.42%)
ఎస్టీలు: 37,08,408 (10.43%)
బీసీలు: 2,00,37,668 (56.36%)
ఇతరులు: 56,13,389 (15.89%)

సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో 1,15,71,457 గృహాలు ఉన్నాయి. వీటిలో 1,12,36,849 (97.10%) కుటుంబాల నుంచి 3,55,50,759 మంది వివరాలు నమోదు చేసుకున్నారు.

కమిటీ నివేదిక సిఫారసులు అమలులోకి వస్తే సామాజిక న్యాయం మరింత బలపడుతుందని, వెనుకబడిన వర్గాల సాధికారతకు తోడ్పడుతుందని సమీకృతంగా కమిటీ అభిప్రాయపడింది.

# ఆదాయ వనరుల సమీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ..

ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించడం ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశ్యం అని భట్టి అన్నారు.

**సామాన్యులకు అందుబాటులో గృహాలు**

హౌసింగ్ బోర్డు నిర్మించే ఇళ్ల అమ్మకం సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరాన్ని సమావేశంలో చర్చించారు. గృహ నిర్మాణ రంగంలో పారదర్శకతను పెంచడానికి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

**ఆదాయ వనరుల సమీకరణపై సమీక్ష**

రాష్ట్ర ఆదాయ వనరులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా కమర్షియల్ టాక్స్, స్టాంప్స్ రిజిస్ట్రేషన్, గనుల శాఖల ద్వారా వచ్చే ఆదాయాల్లో నమోదైన వృద్ధిని విశ్లేషించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూర్చడానికి ఈ శాఖల ఆదాయాన్ని మరింత పెంచే మార్గాలపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పలు కీలక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక పురోగతికి, ప్రజల సంక్షేమానికి అవసరమైన చర్యలపై ఈ సమావేశం ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేసింది.

# వచ్చే ఏడాది కాజీపేట ఆర్ఎంయూ ప్రారంభం

**అక్షర విజేత, హైదరాబాద్:**

కాజీపేటలో నిర్మిస్తున్న నూతన అత్యాధునిక రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయూ)లో 2026లో ఉత్పత్తి ప్రారంభమవుతుందని కేంద్ర రైల్వేశాఖామంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. మరో మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఆయన శనివారం మధ్యాహ్నం ఆర్ఎంయూ పనులను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ రూ.500 కోట్ల అంచనాతో ఈ ప్రాజెక్టును ప్రారంభించామనీ, ఈ ఏడాది డిసెంబర్‌లో పు సివిల్ వర్క్స్ పూర్తవుతాయని చెప్పారు. ఇక్కడ రైల్వే కోచ్‌లు, ఇంజిన్‌లు, మెట్రో కోచ్‌లు, వ్యాగన్‌లు తయారవుతాయన్నారు. వందేభారత్ రైల్వే కోచ్‌లకు డిమాండ్ అధికంగా వుందని, ఇప్పటికే 150 వందేభారత్ కోచ్‌ల ఎగుమతులకు సంబంధించిన ఆర్డర్‌లు వచ్చాయని తెలిపారు. మెట్రో కోచ్‌ల ఎగుమతుల కోసం కూడా ఆర్డర్‌లు వచ్చాయన్నారు. కాజీపేట ఆర్ఎంయూలో 4 విశాలమైన బే 1, బే 2, బే 3, బే 4లను నిర్మించారన్నారు.

**40 ఏండ్ల కల సాకారమవుతోంది : మంత్రి జి.కిషన్‌రెడ్డి**

కాజీపేటలో ఆర్ఎంయూ 40 ఏండ్ల కల అని, ప్రాజెక్టు నిర్మాణంతో ఆ కల సాకారమవుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖామంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ అనేక దశాబ్దాల ప్రజల కల అని అన్నారు.

మాజీ ప్రధాని నర్సింహారావు హయాంలో కూడా ఈ కోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నాలు జరిగాయన్నారు. మోడీ ప్రధాని అయ్యాక కాజీపేటలో రైల్వే ఇంజిన్లు, కోచ్‌లు, వ్యాగన్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలని నిర్ణయించి నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు.

ఈ యూనిట్ ద్వారా సుమారు 3 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. తెలంగాణలో మొత్తం 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. ఇందులో వరంగల్ రైల్వే స్టేషన్ కూడా ఉందన్నారు. వరంగల్ రింగ్ రోడ్డు నిర్మాణం సగం పూర్తయిందన్నారు.

**మామునూరు ఎయిర్‌పోర్ట్ భూసేకరణ పూర్తి చేయాలి**

వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి భూ సేకరణ సత్వరమే పూర్తి చేస్తే వెంటనే పనులు చేపడుతామని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అప్పటి సీఎం కేసీఆర్‌కు అనేకమార్లు లేఖలు రాశానన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా విన్నవించినట్టు చెప్పారు. కాజీపేట ఆర్ఎంయూ యూనిట్‌కు భూములు ఇచ్చిన స్థానికులకు సంబంధించి ఉద్యోగావకాశాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ బాధ్యత తీసుకోవాలని మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. స్థానికులకు ఉద్యోగాల కోసం రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేస్తే.. కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, ఎం.ధర్మారావు, జి.విజయరామారావు, రావు పద్మ తదితరులున్నారు.

**మంత్రికి భూనిర్వాసితుల వినతి**

భూ నిర్వాసితులు రైల్వే మంత్రిని కలిసి ఉద్యోగావకాశాలు ఇవ్వాలని కోరారు. అయితే, రైల్వే జాక్ నేతలు మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి మెమోరాండం ఇవ్వడానికి గంటల తరబడి వేచి చూసినా ఫలితం లేకపోయింది. రైల్వే అధికారులు సరైన ఏర్పాట్లు చేయలేదు.

# లైంగిక వేధింపులు బాలికలను నిరుత్సాహపరుస్తున్నాయి

"ఉపాధ్యాయులు వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మన విద్యాసంస్థలు మన పిల్లలకు సురక్షితంగా లేవా? జీవితమే సురక్షితంగా లేని చోట వారు మెరుగైన జీవితం గురించి ఎలా కలలు కంటారు? జీవితంలోని ప్రతి దశలోనూ ముందుకు సాగడానికి బాలికలు రెండింతలు పోరాటాన్ని ఎదుర్కొంటారు. ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా బాలికలను నిరుత్సాహపరుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ కేసులను గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని, అలాంటి సంఘటనలను నివారించడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని" ఆమె డిమాండ్ చేశారు.

ఒడిశాలో లెక్చరర్ లౌంగిక వేధింపులు భరించలేక బీఈడీ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అదే తరహాలో అధ్యాపకుల వేధింపులు తట్టుకోలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రేటర్ నోయిడాలో జరిగింది. పోలీసుల కథనం మేరకు నోయిడాలోని శారదా విశ్వవిద్యాలయంలో ఓ విద్యార్థిని బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్ రెండో సంవత్సరం చదువుతుంది. గత శుక్రవారం రాత్రి ఆమె క్యాంపస్‌లోని బాలికల హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకోగా, తోటి విద్యార్థులు సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

# అధ్యాపకుల వేధింపులకు నోయిడాలో మరో విద్యార్థి బలి

**అక్షర విజేత,ఢిల్లీ:**

ఒడిశాలో లెక్చరర్ లౌంగిక వేధింపులు భరించలేక బీఈడీ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అదే తరహాలో అధ్యాపకుల వేధింపులు తట్టుకోలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రేటర్ నోయిడాలో జరిగింది. పోలీసుల కథనం మేరకు. నోయిడాలోని శారదా విశ్వవిద్యాలయంలో ఓ విద్యార్థిని బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్ రెండో సంవత్సరం చదువుతుంది. గత శుక్రవారం రాత్రి ఆమె క్యాంపస్‌లోని బాలికల హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకోగా, తోటి విద్యార్థులు సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

గదిలో ఒక సూసైడ్ నోట్ దొరికింది. అందులో డెంటల్ విభాగంలోని ఒక మహిళా లెక్చరర్, మరో అధ్యాపకుడు కలిసి విద్యార్థినిని మానసికంగా వేధించారని ఆమె ఆరోపించింది. వెంటనే ఆ ఇద్దరినీ పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగుతుంది. విద్యార్థిని ఆత్మహత్య యూనివర్సిటీలో సంచలనం రేపింది. నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలంటూ అక్కడి విద్యార్థులు ఆందోళనకు దిగారు. పోలీసులు వారికి నచ్చచెప్పి నిరసనలను విరమింపజేశారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని నోయిడా పోలీసు అధికారి ఒకరు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడామని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# కృష్ణమ్మ పరవళ్లు.. జూరాలకు భారీ వరద !

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి పెద్ద ఎత్తున ఇన్ ఫ్లో రావడంతో జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈరోజు (శనివారం) సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్టులోకి ప్రవేశించే వరద నీటి ప్రవాహం (ఇన్‌ఫ్లో) 1,14,000 క్యూసెక్కులుగా నమోదైంది. వరద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమై 23 గేట్లను ఎత్తి దిగువన శ్రీశైలం వైపు విడుదల చేశారు.

**ఇదిలా ఉండగా, జూరాల స్పిల్‌వే ద్వారా ప్రస్తుతం 89,378 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా.. పవర్ హౌస్ ద్వారా 28,505 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.**

భీమా లిఫ్ట్– ద్వారా 650 క్యూసెక్కులు, కొయిలసాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కులు, నెట్టంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 1,030 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 600 క్యూసెక్కులు, ఆర్డీఎస్ లింక్ కాల్వ ద్వారా 150 క్యూసెక్కులు, పారలల్ కెనాల్ 700 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్– ద్వారా 700 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ఇతర డిమాండ్లు మొత్తం కలిపి 1,21,994 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టు నుంచి విడుదల అవుతోంది. జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు (9.657 టీఎంసీలు సామర్థ్యం) కాగా, ప్రస్తుతం నీటిమట్టం 317.300 మీటర్ల (1,041.010 అడుగులు) వద్ద ఉంది. ప్రాజెక్టులో మొత్తం నీటి నిల్వ 7.279 టీఎంసీలు ఉండగా, లైవ్ స్టోరేజ్ 3.572 టీఎంసీలుగా ఉంది. వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పర్యవేక్షణను మరింత కఠినంగా నిర్వహిస్తున్నారు. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.



## మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా!!**

**అక్షర విజేత, శివంపేట.**



శివంపేట మండల కేంద్రంలోని చండి గ్రామానికి చెందిన సింగంశెట్టి స్రవంతి రెండు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి చికిత్స నిమిత్తం 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయించారు. ఈ కార్యక్రమంలో చండి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఈ ముత్యం రెడ్డి మరియు బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఇంచార్జ సత్యనారాయణ కుమార్ బొబ్బిలి యాదిరెడ్డి కమ్మరి నర్సింలు పుల్లగుల్ల వెంకటరెడ్డి కమ్మరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మానిఫెస్టో ప్రకారం సిపిఎస్ రద్దు పూర్తి బాధ్యత పిఆర్ టియుదే

**ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి**



**అక్షర విజేత, మోర్తాడ్ :**

ప్రభుత్వ మానిఫెస్టో లో పెట్టిన సిపిఎస్ రద్దు పిఆర్ టియు బాధ్యత అని పూర్తి హామీ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పాలెం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2025 సంవత్సరానికి పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వంగ మహేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి ట్రాన్స్ఫర్లు పదోన్నతులపై సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించడం జరిగిందని, త్వరలోనే ఉపాధ్యాయులు కోరుకునే విధంగా ఆదేశాలు జారీ అవుతాయని ప్రత్యేక అంశం ఐన 2003 డిస్సీ ఉపాధ్యాయులకు ఒపీఎస్ కి సంబంధించి క్యాబినెట్ కమిటీతో చర్చించడం జరిగిందని, ఫైల్ ఫైనాన్స్ సెక్రటరీ వద్ద ఉందని, త్వరలోనే వారు కోరుకున్నవిధంగా న్యాయం జరుగుతుందని, అలాగే రానున్న రోజుల్లో ప్రభుత్వ మానిఫెస్టో లో పెట్టిన సిపిఎస్ రద్దు పిఆర్ టియు బాధ్యత అని పూర్తి హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వంతో జరిగిన చర్చల విధంగా జడ్పీజీపీఫ్ కి సంబంధించిన పెండింగ్లో ఉన్న బడ్జెట్ రిలీజ్ కానుందని, పిఆర్టియు అందరినీ కలుపుకొని అన్ని కేటగిరీల ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక పెద్ద సంఘం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కిషన్, మోర్తాడ్ మండల అధ్యక్షులు మగ్గిడి ప్రవీణ్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు సాయి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వర్, మండల కార్యదర్శి రాములు, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రావు, ఉపాధ్యాయులు మహేష్, నరసింహస్వామి, త్రివేణి, మమత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శనివారం పెద్ద శంకరంపేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అందజేశారు. టింకటి గ్రామానికి చెందిన జింక లక్ష్మి 18500 రూపాయలు. శివాయపల్లి గ్రామానికి చెందిన కుక్కల పుణ్యవతి 18 వేల రూపాయలు. మూసాపేట గ్రామానికి చెందిన కురుమ కిష్టమ్మ 11500 రూపాయల జూకల్ గ్రామానికి చెందిన యాసిన 28వేల 500 రూపాయల చెక్కులను మాజీ ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.మాజీ ఎంపిటిసి దత్తు. బిఆర్ఎస్ నాయ కులు సుభాష్. శంకర్ గౌడ్. నర్సింలు. రవీందర్. విట్టల్ గౌడ్. కుమ్మరి శంకరయ్య. అమర్. కోణం అంజయ్య. యాకూబ్. సాయిలు. రమేష్. రాములు .లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో డిసిపి సునీత రెడ్డి శాంతిభద్రతల పరిశీలన.

**విద్యార్థులతో స్థానిక ప్రజలతో శాంతి భద్రతల గురించి చర్చించిన డిసిపి.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం బస్టాండ్ వద్ద ప్రజలతో శాంతిభద్రతల అంశంపై మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు శనివారం సాయంత్రం సాగర్ ప్రధాన రహదారి వెంట, వాణిజ్య సముదాయాల ప్రజలతో మాట్లాడుతూ పరిస్థితులు తెలుసుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం బస్టాండ్ వద్ద పాఠశాల, కళాశాల, విద్యార్థిని, విద్యార్థులతో, ప్రజలతో శాంతి భద్రత అంశాలపై డీసీపీ సవితారెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి, మంచాల సీఐ మధు, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు ఈ- సమన్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

పోలీసు సిబ్బంది ప్రత్యేకంగా కోర్టు కేసుల్లో వేగవంతమైన సేవలకై టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. శనివారం పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ యందు కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లకు "ఈ-సమాన్స్" శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రారంభించి అనంతరం కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ – సమాన్స్ నిర్వహణపై పోలీస్ సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి కేసులో సంబంధిత వ్యక్తులకు సమయానుగుణంగా ఈ – సమాన్స్ జారీ చేయాలని, పారదర్శకత, వేగవంతమైన సేవలకై టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించాలన్నారు. సంబంధిత డిజిటల్ ప్లాట్ ఫామ్లను వాడడంలో శిక్షణ తీసుకుని, ప్రతి ఆదేశాన్ని రికార్డు చేయాలని సూచించారు." సంబంధిత అన్ని కోర్టుల నుండి సమన్సు జారీ చేసిన వాటిని అట్టి సమాన్స్ లను పోలీస్ స్టేషన్లో వారు డౌన్లోడ్ చేసుకుని ఆ సమాన్స్ ను వాటిని త్వరితగతిన సర్వ్ చేయాలి అని తెలియజేయడం జరిగింది. ఈ శిక్షణను సిబ్బంది సద్వినియోగపరుచుకొని శిక్షణ పూర్తి అయిన అనంతరము సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓలకు ఈ శిక్షణ గురించి క్లుప్తంగా తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆదనపు డీసీపీ(అడ్మిన్) బస్వారెడ్డి, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీ సతీష్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్యాం కుమార్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని కోర్ డ్యూటీ ఆఫీసర్లతో పాటు ఐటి కోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను కలిసిన పోలీస్ కమిషనర్



**అక్షర విజేత , నిజామాబాద్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ను మర్యాద పూర్వకంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పుష్పగుచ్చం ను అందజేశారు. శనివారం నిజామాబాద్ లో కలెక్టరేట్ లో జరిగే సమావేశానికి విచ్చేసిన సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ను పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు.

## వీధి కుక్కల దాడి మరల పునారావృతం కాకుండా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి!

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!**



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని రుప్ల తండాలో వీధి కుక్కల దాడిలో జరుకుల ఓబ్యా లావణ్య దంపతుల మూడేళ్ల నితిన్ శుక్రవారం బయట ఆడుతుండగా కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించారు ఈ విషయం తెలుసుకున్న శివంపేట్ తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాజీ వైస్ ఎంపీపీ రమకాంత్ రెడ్డి నితిన్ కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి పబ్బ మహేష్ గుప్తా 10000 వైస్ ఎంపీపీ రమకాంత్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం గా అందజేశారు. పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ జన్మదిన జరుపుకొని 24 గంటలు గడవక ముందే కుక్కల దాడిలో బాలుడు చనిపోవడం బాధాకరమన్నారు . ఇలాంటి ఘటన మన మండలంలో మొదటిసారిగా జరిగింది . ఇలాంటి చర్యకు ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారి కుటుంబానికి పరామర్శించి తగిన ఆర్థిక సాయం చేయాలన్నారు. అధికారులు వెంటనే స్పందించి పశు సంవర్ధక శాఖ రెవెన్యూ మండల పరిషత్ అధికారుల తో మాట్లాడి వీధి కుక్కల నుండి ప్రజలను రక్షించాలని డిమాండ్ చేశారు.

## విధులకు ఆటంకం కలిగించిన ఐదుగురిపై కేసు

**ఆక్రమణలు తొలగింపు సందర్భంగా ఉద్రిక్తత**

**ప్రజలను పోలీసులపై రెచ్చగొట్టిన లీడర్లు**

**పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన మజ్లీస్**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ నగరంలోని అహ్మదీబజార్ లో రోడ్డుపై ట్రాఫిక్ కు ఇబ్బందిగా ఉన్నప్పుడు ఆక్రమణలు తొలగించేందుకు ప్రయత్నించిన పోలీసుల విధులకు ఆటంకం కలిగించారు స్థానికులు. వారిని రెచ్చగొట్టి పోలీసులపైకి ఉసిగొల్పిన ఐదుగురిపై పోలీసు శాఖ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నిజామాబాద్ నగరంలో శుక్రవారం సాయంత్రం రెండవ టౌన్ పరిధిలో జరిగిన ఆక్రమణల తొలగింపు అక్కడ ఉద్రిక్తతలకు కారణమైన నలుగురు మజ్లీస్ నాయకులు, మరో వ్యక్తిపై పోలీసు శాఖ కేసు నమోదు చేసింది. ఫుట్ పాత్ లను, రోడ్డును ఆక్రమించి దందాలు చేస్తున్న వారి దుకాణాల ముందు ఉన్న ఆక్రమణలు తొలగించవద్దని, వారికి ప్రత్యామ్నాయం చూయించాలని, ఇతర ప్రాంతాల్లో ఆక్రమణలు తొ లగించకుండా ఇక్కడ ఎలా చేస్తారని పలువురు మజ్లీస్ నాయకులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. స్థానికంగా ఉన్న చిరు వ్యాపారులను రెచ్చగొట్టారు. పోలీసులు సంయమనంతో ఆక్రమణలు తొలగిస్తుంటే వారికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు విధులకు ఆటంకం కలిగించినందుకు వారిపై కేసులు నమోదు చేశారు పోలీసులు. మజ్లీస్ నాయకులు నగరాన్ని డెవలప్ కాకుండా ఉండేందుకు ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి తమ పార్టీ ఉనికి కోసం ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలున్నాయి. శుక్రవారం జరిగిన వివాదం వెనుక రాజకీయ కోణం ఉండగా కాంగ్రెస్ నాయకులపై మజ్లీస్ నేతలు ఒక వీడియోను విడుదల చేయడం గమనార్హం.




## చార్టెడ్ అకౌంటింగ్ కోర్స్‌పై మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన



**అక్షర విజేత: చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ఐ.సిఏ.ఐ కరీంనగర్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు సీఏ కోర్సు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికాస చైర్మన్ చార్టెడ్ అకౌంటెంట్ గందెశ్రీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కెరీర్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని చేపట్టగా చార్టెడ్ అకౌంటెంట్ తనకు మహేష్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. చార్టెడ్ అకౌంటెన్సీ కోర్స్ యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ కోర్సు యొక్క పరీక్ష విధానము కాలవ్యవధి లభించే ఉపాధి అవకాశాలను గూర్చి వివరించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ సి ఏ వంటి ప్రొఫెషనల్ కోర్సును గూర్చి తమ విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు గాను ఐ సి.ఏ.ఐ కరీంనగర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిజిటి కామర్స్ ఎస్కె ఆసిఫ్ అలీ, పిజిటి ఎకనామిక్స్ అందె సురేందర్,పీజీటీ సివిక్స్ పి. రాములు పదవ తరగతి,ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు కోసం తహసీల్దార్ ఆఫీస్ ఎదుట దంపతుల భిక్షాటన..

**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**



వేములవాడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఓ దంపతులు భిక్షాటన చేసి వినూత్న నిరసన తెలిపారు. తాళ్లపల్లి అక్షయ్-మమత దంపతులు గత మూడు నెలలుగా రేషన్ కార్డు కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా తమ సమస్యకు పరిష్కారం లేకపోవడంతో ఈ విధంగా నిరసనకు దిగినట్లు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆవేదన వ్యక్తం చేసిన వారు, ఓపిక నశించి, కార్యాలయాల చుట్టి తిరిగి అధికారులు పట్టించుకోకపో వడంతో ఇలా రేషన్ కార్డు కొరకు బిక్షాటన చేయాల్సి వచ్చిందని అన్నారు. విషయం తెల్సుకు న్న తహసీల్దార్ మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## జమలాపురం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు

**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఆపద మొక్కులవాడు ఆ పదం నుంచి రక్షించేవాడు కోరిన వరములు నోసగే మహిమాన్వితుడు అని కీర్తింపబడుతున్న తెలంగాణ తిరుపతగా పేరుగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామిని శనివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. వేద పండితులు ప్రాతః కాల అర్చనలు చేసి అమ్మవారిని స్వామివారిని పల్లకిలో మేళ్ల తాళాలతో తోడుకొని వచ్చి నిత్య కళ్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మహిళలు పొంగల్ పొంగించి స్వామివారికి నివేదించారు. ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ సత్రంలో అన్నదానం గావించారు. కార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామ్ చంద్ర మూర్తి, ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, ఆలయ పర్యవేక్షకురాలు కే విజయ కుమారి, మురళీమోహన్ శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## జర్నలిస్టుకు పదివేల ఆర్థిక సహాయం



**అక్షర విజేత ఖమ్మం:ః**

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన జర్నలిస్ట్ వెంపటి నాయుడుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవిలతో కూడిన జర్నలిస్టుల బృందం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కొన్ని రోజుల క్రితం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించి కుటుంబ సమేతంగా తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మన జ్యోతి, వి ఎన్ బి న్యూస్ ఛానల్ ఖమ్మం ప్రతినిధి వెంపటి నాయుడుతో పాటు అతని కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ స్పందించి ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న జర్నలిస్టు వెంపటి నాయుడు నివాసానికి వెళ్లి శనివారం పరామర్శించారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, ఎటువంటి ఇబ్బంది వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ తక్షణ సహాయం కింద పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జర్నలిస్టు వెంపటి నాయుడుకు అందజేశారు. జర్నలిస్టు వెంపటి నాయుడు ను పరామర్శించిన వారిలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, వనం నాగయ్య, కలువకొలను హరీష్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, నాయకులు పొన్నెబోయిన పానకాలరావు, వుల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, గుర్రం మనోజ్ తదితరులు ఉన్నారు.

## 24వ తారీఖున కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఖమ్మంలో జరుగు సభను జయప్రదం చేయండి

**-హెల్.భద్రం మాదిగ,ఎం ఆర్ పి ఎస్ /ఎంఎస్ పి మండల ఇంచార్జ్**

**అక్షర విజేత ముదిగొండ:ఃః-**



ఎమ్మార్పీఎస్ /ఎంఎస్పి వ్యవస్థాపక పితామహులు పద్మశ్రీ అవార్డు గ్రహీత బడుగు బలహీన వర్గాల ఆపద్బాంధవుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన వికలాంగులకు వృద్ధులకు అదనంగా 2000 రూపాయలు పెంచుతామని పెట్టి ప్రభుత్వం ఏర్పాటు దాదాపుగా రెండేళ్లు కావస్తున్న ఇచ్చిన మాటకు కట్టుబడకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండి తాత్సారం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఎండగడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే వికలాంగులకు వృద్ధులకు పించను పెంచి వారి వారి ఎకౌంట్లో వేయవలసిందిగా డిమాండ్ చేయుటకు ఈ నెల 24వ తారీఖున ఖమ్మంలో జరుప తలపెట్టు సభను జయప్రదం చేయుటకు జిల్లావ్యాప్తంగా వికలాంగులు ప్రజాస్వామ్యవాదులు బహుజన వాదులు ప్రజాహితం కోరు వివిధ రకాల పార్టీల వారు వితంతు పింఛన్ పెంపునకై మహిళా సంఘాల వారు వివిధ రకాల ప్రజా సంఘాల వారు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయవలసిందిగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముదిగొండ మండల ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ లంజపల్లి భద్రం మాదిగ కోరినారు.

## బాధిత కుటుంబానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పరామర్శ

**అక్షరవిజేత మామడ:**



మండలం లోని పోతారం గ్రామానికి చెందిన కంచాని శ్రీనివాస్ కుమారుడు శ్రీకర్ గత మూడు రోజుల క్రితం అకాలమరణం చెందాడు. శనివారం రోజున నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి శ్రీనివాస్ కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఆయన తో పాటుకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రఫీ కాలగిరి గంగారెడ్డి,మాజీ ఎంపీటీసీ మంగు లింగన్న ఆత్మ డైరెక్టర్ రెడ్డి నర్సారెడ్డి ఉన్నారు

# హక్కుల సాధన కోసం ఉద్యమాలకైనా వెనుకాడం



**అక్షర విజేత, మోర్తాడ్ :**

ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేయడానికైనా వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి అన్నారు. కమ్మరపల్లి మండలంలోని కోనసముందర్ తో పాటు పలు గ్రామాలలో నిర్వహించిన పిఆర్టియు సభ్యత నమోదు కార్యక్రమానికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోహన్ రెడ్డి కిషన్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ సమస్యల పరిష్కార విషయంలో పిఆర్ టియు ఎల్లవేళలా ముందు వరుసలో ఉంటుందని నాటి నుండి నేటి వరకు జరిగిన ఉద్యమాలు వచ్చిన జీవోలు ఈ అంశాన్ని స్పష్టం చేస్తాయన్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయులకే అవకాశం ఇవ్వడం ద్వారా ఉపాధ్యాయులకు మరింత బలం చేకూరుతుందని అంతే తప్ప బయట వ్యక్తుల్ని పార్టీల సంబంధిత నాయకులను ఇలాంటి ఎన్నికలలో గెలిపించడం ద్వారా ఉపాధ్యాయులకు జరిగే మేలు ఏమాత్రం ఉండదన్న విషయం ఇప్పుడిప్పుడే ఉపాధ్యాయులు తెలుసుకుంటున్నారని అన్నారు. పెండింగ్ బిల్లుల విషయంలో సంఘం స్పష్టమైన వైఖరితో ఉందని త్వరలోనే అన్ని రకాల పెండింగ్ బిల్లులు మంజూరి అవుతాయని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార విషయంలో ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి రాష్ట్ర నాయకత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం పెండింగ్ బిల్లులను మంజూరీ చేయకపోతే అన్ని సంఘాలను సమయత్వం చేసి పిఆర్ టియు ముందుండి ఉద్యమ పాట చేపడుతుందని స్పష్టం చేసారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోహన్ రెడ్డి కిషన్లతో పాటు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో ప్రధాన కార్యదర్శి అంజాద్ సుల్తాన్ , సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాసమూర్తి లతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఘనంగా అమ్మవారి ఘటపూజ

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**



ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ శాంతినికేతన్ కాలనీలోని కళ్ళు కాంపౌండ్‌లో పిట్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారి ఘటపూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్ తనయుడు, యువ నాయకుడు ముద్దం మల్లికార్జున యాదవ్ మరియు ముద్దం మహేష్ యాదవ్ పాల్గొన్నారు. సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, చందు యాదవ్, బుర్రి యాదగిరి తదితరులు ఈ ఘటపూజ కార్యక్రమానికి హాజరై, అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## బాలికల కళాశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యా అధికారి


**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమల పూడి రవికుమార్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో తరగతుల నిర్వహణ, అధ్యాపకుల పనితీరును స్వయంగా పరిశీలించారు. కళాశాల ఆవరణలో పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలలో జిల్లాలోనే అత్యధికంగా అడ్మిషన్లను చేయడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో రెండవ సంవత్సరం విద్యార్థులకు ప్రణాళికాబద్ధంగా వంద శాతం ఫలితాలను సాధించేందుకు ఇప్పటినుండే అన్ని సబ్జెక్ట్ ల అధ్యాపకులు సమన్వయంతో పని చేస్తూ అధ్యాపకులు బోధన తీరును మెరుగుపరుచుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ కళాశాలలో విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలన్నారు. ఇంటర్మీడియట్ బోర్డ్ సూచించిన టైం టేబుల్ ప్రకారము తరగతులను నిర్వహించాలని అన్నారూ. కళాశాలలో అధ్యాపకేతర సిబ్బంది అడ్మిషన్ ల పనిని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థి యొక్క డేటాను కంప్యూటర్ల లలో నిక్షిప్తం చేయడంతో పాటు అపార్ నెంబర్లను, పెన్ నెంబర్ ల పని పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కళాశాలలో అవసరమైన మరమతులు, ఫర్నిచర్, విద్యుత్ మరమ్మతులు తదితర అవసరాలను తీర్చేందుకుగాను ఇంటర్ బోర్డు నిధులను కేటాయించిందని ఈ నిధుల ద్వారా కళాశాలలో సమస్యలు పరిష్కరించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ కు సూచించారు. కళాశాలను అని రంగాలలో అభివృద్ధి పరుస్తూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ప్రిన్సిపల్ శ్రీ బుద్దిరాజ్ ను జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి రవికుమార్ ఈ సందర్భంగా అభినందించారు.



# ఖమ్మంలో ఆంధ్రా భూ బకాసురుడి అరాచకం!

## -తెలంగాణ ప్రజా చైతన్య వేదిక



**అక్షర విజేత ఖమ్మం:-**

ఏపీలో వెలగబెట్టింది చాలక తెలంగాణలోనూ విచ్చలవిడి అక్రమాలు. ఖమ్మంలో ఎన్నారై భూములపై కన్నేసి అక్రమంగా రిజిస్ట్రేషన్లపరంపర. అమ్మపాలెంలో అమ్ముడుపోయిన ఆర్బీఐ నిబంధనలు.. యధేశ్చగా కోర్టు ధిక్కరణ. ఏపీలో గత ప్రభుత్వ పెద్దల తాలూకా మనిషినంటూ బరితెగింపు. ఇప్పుడు ఖమ్మాన్ని తాకిన ఆంధ్రా రియల్ ఎస్టేట్ విష సంస్కృతి. తొలుత రిజిస్ట్రేషన్.. ఆనక 60-40 పర్సెంటేజీతో సెటిల్మెంట్. ఖమ్మంలో కొత్త తరహా సెటిల్మెంట్లకు బొడ్డు కోసిన "కొత్తా దేవుదండీ"! నయీమ్ తరహా నయా దందాతో వణికిపోతున్న ఖమ్మం నడి బొడ్డు

ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల నడుమ ఉన్న ఖమ్మం జిల్లా రెండు రాష్ట్రాల మిశ్రమ సంస్కృతికి పెట్టింది పేరు.. కమ్యూనిస్టులకు కంచుకోటగా చెప్పుకునే ఖమ్మం గడ్డ రాజకీయ చైతన్యానికి నిజంగా ఓ కొలమానమే.. అలాంటి ఖమ్మం జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగానికి అమితమైన ప్రాధాన్యం ఉంది.. అయితే భూ వ్యాపారం నేలను విడిచి ఆకాశాన్ని తాకిన రోజుల్లోనూ ఇక్కడ నిబంధనల ఉల్లంఘన తలెత్తింది లేదు.. కాగా ఓ ఆంధ్రా నయవంచకుడు ఖమ్మం రియల్ ఎస్టేట్ లో నయీమ్ మాదిరి ఆగడాలకు బరితెగిస్తున్నాడు.. మునుపెన్నడూ లేని చందంగా ఖమ్మంలో నయా విష సంస్కృతికి పురుడు పోశాడు.. ఇక్కడి ఎన్నారై భూములపై కన్నేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని కోట్లల్లో సెటిల్మెంట్ కు తెర లేపాడు..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ సర్కారు కొలువై ఉన్నప్పుడు నాటి ప్రభుత్వ పెద్దల పేర్లను ఎంచక్కా వాడుకున్న ఈ ప్రబుద్ధుడు అటు ఆంధ్రాలో ఇటు హైదరాబాద్ లో రియల్ దందా సాగించాడు. సీఎం పేషీలో ప్రముఖుల పేర్లు వల్లెవేస్తూ రియల్ ఎస్టేట్ పైరవీలు నడిపాడు. ఇప్పుడు దినదినాభివృద్ధి చెందుతున్న ఖమ్మంపై అతగాడి దృష్టి పడింది.. "కోర్టు వివాదంలో ఉన్న భూములైనా.. ఎన్నారైలకు చెందిన భూమి అయినా.. పోరంబోకు భూములైనా.. ఇక మీ భూమిలో ప్రభుత్వ భూమి కలిసి ఉన్నా సరే.. అసలు పూర్తిగా సర్కారు స్థలమే అయినా సరే.. చివరికి అది అసైన్డ్ భూమి అయినా ఫర్వాలేదు.. నేను చెప్పిన పేరిట రిజిస్ట్రేషన్ చేయండి.. అంతే చాలు.. మిగతాది నేనే చూసుకుంటా" అంటూ ఖమ్మంలో విలువైన భూములపై గద్దలా తిరుగుతున్నాడు. ఇలా భూములను అన్యాక్రాంతం చేసే క్రమంలో ఎలాంటి పరిణామాలకైనా తనదే బాధ్యత అంటూ భరోసా ఇస్తున్నాడు. రిజిస్ట్రేషన్ తర్వాత 60-40 పర్సంటేజీతో సెటిల్మెంట్ చేయడాన్ని ఇతను ఆనవాయితీగా మార్చుకున్నాడు. "రెండు రాష్ట్రాల్లో పోలీస్ పవర్ నా చేతిలో ఉంది.. రెవెన్యూలో ఎలాంటి రికార్డు కదలాలన్నా నాకు చిటికెలో పని.. మీరు రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వచ్చి నేను చెప్పిన పేరిట రిజిస్ట్రేషన్ చేస్తే అంతే చాలు.. భూమిపైకి వెళ్లేటప్పుడు ఎవరడ్డు వచ్చినా నేనే చూసుకుంటా.. పరిస్థితి చేయి దాటితే రౌడీలను రంగంలోకి దించుతా.. లోకల్ రౌడీలు సరిపోకపోతే హైదరాబాద్ నుంచి గుండాలను దించుతా.." క్లుప్తంగా ఇది ఆ భూ బకాసురుడి తీరు. భూముల అన్యాక్రాంతం కోసం ఎంతకైనా తెగించి, దేనికైనా బరితెగించడంలో అతను "ప్రవీణు"డు. ఖమ్మంలో నయా నయీమ్ తరహాలో రెచ్చిపోతున్న ఈ భూ బకాసురుడి వీర విహంగానికి రియల్ ఎస్టేట్ రంగం కుదేలవుతోంది. ఇతగాడి పోకడకు నివ్వెరపోవడం వ్యాపారులు, బాధితులవంతవుతోంది.

**నిబంధనలు హుష్ కాకి.. ఓ ఎన్నారై భూమి రిజిస్ట్రేషన్..**

భారతదేశాన్ని విడిచి విదేశీ పౌరసత్వం పొందిన ఎన్నారైలు ఇక్కడ ఆస్తులను కొనుగోలు చేసే విషయంలో చట్ట ప్రకారం కొన్ని నిబంధనలున్నాయి. అవేంటంటే.. ఎన్నారైగా ఉన్న వ్యక్తి భారతదేశంలో ఫార్మ్ హౌస్ గానీ, వ్యవసాయ భూమి కానీ, ప్లాంటేషన్ భూమి కానీ కొనుగోలు చేయకూడదు. ఇలా ఒక వేళ కొనుగోలు చేయాలంటే ఆర్బీఐ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. పర్మిషన్ లేకుండా కొనుగోలు చేస్తే భూమి విలువకు మూడు రెట్ల జరిమానాను భారత ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇలా ఎన్నారైలు కొనుగోలు చేసిన భూమిని మరొకరికి విక్రయించడం కూడా చట్ట ప్రకారం నిషిద్ధమే అవుతుంది. అలాంటి భూములను బినామీ పేర్లతో కొనుగోలు చేసే "ప్రావీణ్యం" మన సిద్ధహస్తుడికే చెల్లుతోంది. ఖమ్మం జిల్లా కేంద్రానికి చుట్టూ 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న భూములు ధర పరంగా రెక్కలు తొడుక్కున్నాయి. దీంతో రియల్ భూ బకాసురులు భూముల అన్యాక్రాంతానికి ఎంతకైనా తెగిస్తున్నారు. ఖమ్మం నగరానికి పన్నెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అమ్మపాలెంలో ఈ ఆంధ్రా కబ్జాకోరు ఒక ఎన్నారైకి చెందిన ఎనిమిదెకరాల భూమిపై కన్నేశాడు. ఈ భూమి కోర్టు వివాదంలో ఉన్నప్పటికీ ఒక బినామీ పేరిట జీపీఏ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఈక్రమంలో ఆర్బీఐ నిబంధనలతో పాటు కోర్టు ధిక్కరణకు కూడా పాల్పడ్డాడు. ఒకవేళ వివాదం చోటుచేసుకుంటే రౌడీయిజాన్ని ప్రదర్శించడం, గుండాగిరీకి దిగడం కోసం మందీ మార్బలాన్ని సిద్ధం చేసుకున్నాడు. అలాగే ఈ భూమికి పక్కనే ఉన్న మరో వివాదాస్పద భూమిలో సైతం రూ.3 కోట్లను బయానా రూపంలో పుచ్చుకోవడం ఇప్పుడు మరింత వివాదాస్పదంగా మారింది. ఇలా వివాదాల్లో ఉన్న భూములను తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ తర్వాత ఆ వివాదాన్ని మరింత పెంచి పెద్ద చేయడాన్ని ఇతగాడు తన నైజంగా మార్చుకున్నాడు. ఈక్రమంలో పోలీసింగ్, రెవెన్యూతో పాటు ఇతర ప్రభుత్వ యంత్రాంగాలను సైతం యధేశ్చగా వాడుకుంటూ, అవసరమైతే రౌడీలను రంగంలోకి దించి ప్రత్యర్థులను, బాధితులను బెంబేలెత్తిస్తున్నాడు.

**ముగ్గురు మంత్రులున్న జిల్లాలో ఏమీ ఈ దుస్థితి..**

రాష్ట్రంలో ఏ జిల్లాకు పట్టని అదృష్టం ఖమ్మం జిల్లాకే పట్టింది. ఎందుకంటే ఇక్కడి నుంచి రాష్ట్ర కేబినెట్ లో ముగ్గురు మంత్రులు కొలువై ఉన్నారు. ఇందులో ఒకరు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కాగా మరొకరు ఎంతో కీలకమైన రెవెన్యూశాఖ మంత్రి కావడం విశేషం. ఇలాంటి ఖమ్మం జిల్లాలో ఆంధ్రా నుంచి వచ్చిన ఒక భూ బకాసురుడు హల్చల్ చేయడమే విడ్డూరం. కమ్యూనిస్టుల ప్రాబల్యం కలిగి అత్యంత చైతన్యం కలిగిన మేధావులున్న ఈ జిల్లాలో ఓ వ్యక్తి ఇక్కడి భూములపై రాబందులా మారి పెత్తనం చేయడం విస్మయం కలిగిస్తోంది. అలాగే సీఎం పేషీలో ప్రముఖుల పేర్లు చెబుతూ ప్రభుత్వ యంత్రాగాలను సైతం ప్రభావితం చేస్తున్న తీరు విస్తుగొలుపుతోంది.

# ఖమ్మం జిల్లా కేంద్రంలో గళమెత్తిన విద్యార్థి లోకయి

## -జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో భారీ విద్యార్థి ర్యాలీ




**అక్షర విజేత ఖమ్మం:-**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని, ప్రభుత్వ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలనీ, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని, ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని

డిమాండ్ చేస్తూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం నుండి పెవిలియన్ గ్రౌండ్ సమీపంలోని అమరవీరుల స్థూపం వరకు భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద

జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు మందా సురేష్ అధ్యక్షతన విద్యార్థి సభ నిర్వహించారు.

ఈ ర్యాలీ, సభలో

జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్య ధోరణి కారణంగా తెలంగాణలో విద్యా రంగం సంక్షోభంలో మునిగిపోయిందని వాపోయారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలం గడిచిపోయింది కానీ ప్రభుత్వ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి మాత్రం ఒక అడుగు ముందుకు పడలేదని అన్నారు. ప్రభుత్వ పెద్దలు,మంత్రులు తమ పర్యటనలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు కానీ విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను మాత్రం విడుదల చేయడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో గత మూడేండ్ల నుండి సుమారు 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ఉన్నాయని అన్నారు. నిధులు విడుదల చేయాలని విద్యార్థి సంఘాలు,తల్లి తల్లిదండ్రులు కోరుతున్న ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తున్నది విమర్శించారు. మరోవైపు ప్రభుత్వ వసతి గృహాలు ప్రమాదకర స్థితిలో నిర్వహిస్తున్నారని తెలిపారు. వర్షాకాలము ప్రారంభమైతే

పై పెచ్చులు ఊడి పడే ప్రమాదకర పరిస్థితుల్లో ప్రభుత్వ వసతి గృహాలు ఉన్నాయని, వాటికి సొంత భవనాలు నిర్మించాలనే కనీస ఆలోచన ప్రభుత్వంలో కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని విద్యార్థినులకు స్కూటీ,ల్యాప్ టాప్ వంటి విద్యా ఉపకరణాలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీల గుమ్మరించి, అధికారం చేపట్టాక దుర్మగరంగా విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచారని ధ్వజమెత్తారు.

మార్పు , ప్రజా పాలన అంటూ ప్రచార ఆర్భాటం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ విద్యా సంస్థలో గతంకంటె మెరుగైన మార్పులు ఎటువంటి మార్పులు జరిగాయో చర్చకి రావాలని సవాల్ చేశారు. ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు మొదలుకొని పాఠశాలల వరకు సంక్షోభంలో మునిగిపోతుంటే మంత్రులు, అధికారులు చోద్యం చూస్తున్నారని మండి పడ్డారు. ఖమ్మం జిల్లా జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం ఉండి కూడా ఖమ్మం జిల్లాకు ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ తీసుకురాలేక పోయారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రావడానికి ఎన్నికలలో కాంగ్రెస్ అనుకూల ప్రచారం చేసిన పార్టీలు, సంస్థలు నేడు విద్యా రంగంలో నెలకొన్న సమస్యల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తక్షణమే ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు. విద్యారంగంపై ఎన్నికల వాగ్దానాలలో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి ఐక్య పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో

జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల,

జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ

జిల్లా నాయకులు బి.రాము, జంపన్న, రాకేష్, చరణ్, వికాస్, యాలాద్రి, జగదీష్, వీర బాబు, నర్మదా, మన్విత, ప్రవళిక, ఎస్.కె.సానియా, ఉపేందర్, వీరబాబు, రోహిత్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

### మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలి
### మహిళలు అంది వచ్చినా అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి





**అక్షర విజేత,గీసుగొండ/హన్మకొండ**

శనివారం గీసుగొండ మండలం కొనాయమాకుల గ్రామంలోని ప్రగతి మండల మహిళ సమైక్య భవనం యందు ప్రగతి మండల మహిళా సమైక్య భవనమునకు నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణమునకు(10లక్షల ఎంపీ నిధులతో) వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో మహిళలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే వారని, నేడు విభిన్న రంగాల్లో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారన్నారు. పరకాల నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మహిళా డైరీ ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.32 కోట్ల రూపాయలతో మహిళా భాగస్వామ్యంతో మహిళా డైరీ ఏర్పాటు చేయబోతున్నామని, మహిళలు తన సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సాహాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సాధికారదే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఉచిత బస్ ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాల నా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చెస్ పోటీలు



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్,మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూలు స్థాయి చెస్ కాంపిటీషన్ కు వివిధ పాఠశాల నుండి విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ జెడ్పిటిసి పంగ మల్లేశం హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆటపాటలతోపాటు మేదస్సును పెంపొందించే ఆటగా వర్ణించడం జరిగింది. అంతేకాకుండా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నటువంటి ఏబిజెఎఫ్ మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మణికంఠకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మణికంఠ, అకాడమిక్ ఇంచార్జ్ విజయ్ హరీష్ అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రాజలింగం, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ మామిల్లగూడెం శాఖలో ఘనంగా బోనాల సంబరాలు



**అక్షర విజేత ఖమ్మం టౌన్:**

మామిల్లగూడెం బ్రాంచ్‌లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో బోనాల పండుగను విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ బోనాల వేడుకను ఉపాధ్యాయులు, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.జానపద నృత్యాలు, పటాకులు, హారతులు, మంగళ వాయిద్యాలతో స్కూల్ ప్రాంగణం సాంస్కృతిక వాతావరణాన్ని తలపించింది. చిన్నారులు పట్టు వస్త్రాలు ధరించి అమ్మవారికి బోనాలు సమర్పించడం మరింతగా ఆకట్టుకున్నది.ప్రిన్సిపల్ మాట్లాడుతూ, “ఈ రకమైన సాంప్రదాయ కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సంస్కృతి, భక్తి భావన పెరుగుతుంది” అని పేర్కొన్నారు.ఈ బోనాల ఉత్సవాన్ని విద్యార్థులు ఆనందంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య ,ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ,ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి ,హై స్కూల్ డీన్ ఉమా ,ప్రైమరీ ఇన్చార్జ్ మధుహారిక, పిపిటి ఇంచార్జ్ గీత , ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### గత పాలకులు మోత్కరావుపేట - చందుర్తి రోడ్డు నిర్మాణానికి అనుమతులు కూడా తేలేకపోయారు...
### చందుర్తి మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలోని పెరిక కళ్యాణ మండపంలో నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డుగా మారిందన్నారు. చందుర్తి మండలంలో 254 నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, 1995 మంది పేర్లను నూతనంగా నమోదు చేయటం జరిగిందని వీటి ద్వారా దాదాపు 2249 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు, 27 లక్షల 83 వేల ఇంటి సభ్యులను అదనంగా రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా నూతన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఫీజు రీయంబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్లకు 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. దేశంలోని పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ప్రారంభించిందని అన్నారు. గత పది సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి పేద ప్రజలను నిలువునా కెసిఆర్ మోసం చేశాడని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని అమలు చేసేందుకు పంచాయతీ రాజ్ చట్టం-2018 కి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీ బిల్లు అసెంబ్లీ లో అమలు చేసే సందర్భంలో అందులో విప్ భాగస్వామ్యం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

**త్వరలోనే చందుర్తి - మోత్కూరావు పేట రోడ్డు పనులు ప్రారంభం..**

త్వరలోనే మేడిపల్లి చందుర్తి మండలాల ప్రజల కోరిక చందుర్తి మోత్కూరావు పేట రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయి పేర్కొన్నారు. గత పది సంవత్సరాలలో కనీసం రోడ్డు నిర్మాణానికి అనుమతులు కూడా తీసుకరాలేకపోయారని అన్నారు. కానీ తను గెలిచిన 11 నెలలోపే అటవీ అనుమతులు తీసుకురావడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభం చేయడం జరుగుతుంది తెలిపారు.



# రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రత్యక్షంగా తనిఖీ చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్..!



**అక్షర విజేత,హన్మకొండ**

కాజీపేటలో నిర్మాణంలో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రత్యక్షంగా తనిఖీ చేసేందుకు హనుమకొండ జిల్లాకు శనివారం నాడు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ విచ్చేసినారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ తో ఆయనకు ఘనంగా స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ..ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టితో తెలంగాణకు ప్రాధాన్యతనిస్తూ స్థాపితమవుతున్న ఈ ప్రాజెక్టు గర్వకారణం అని ఆయన అన్నారు. రూ.750 కోట్లతో నిర్మిస్తున్న ఈ కోచ్ ఫ్యాక్టరీ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.దేశంలో రైలు మౌలిక వసతుల అభివృద్ధిలో ఇది ఒక చారిత్రాత్మక అడుగు అనిఆయనఅన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతోపాటు బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ గారు తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ..

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థుల వేషధారణ...



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పండగ అయినా బోనాల పండుగను మూడవ శనివారం “నో బ్యాగ్ డే” సందర్భంగా పాఠశాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు విచ్చేసి ప్రత్యేక బోనాలు తయారుచేసి ఉపాధ్యాయుల సహకారంతో అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బోనాల పండుగ విశిష్టతను వివరించి, పండగ యొక్క గొప్పతనాన్ని వివరించారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా విద్యార్థినిలు అమ్మవారి వేషధారణలో, విద్యార్థులు పోతరాజుల వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత, గుర్రం బాలకిషన్, ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీధర్, రవి, నరేష్, మమత, స్వప్న, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శ్రీ సాయి స్కూల్ చిన్నారుల బోనాల సంబరాలు



**అక్షరవిజేత మామడ:**

మండలం లోని పొన్కల్ గ్రామం లో శ్రీ సాయి అప్పర్ ప్రైమరీ స్కూల్ లో బోనాల పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని, విద్యార్థులు చాలా ఉత్సాహంగాబోనాలను తయారుచేసి మరియు రకరకాలప్రసాదాలను తీసుకువచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ మన తెలంగాణలోజరుపుకునే ముఖ్యమైన బోనాల పండుగ గురించి మాట్లాడుతూ బోనాలు పండగ విశిష్టత గురించివిద్యార్థులకు చాలా క్లుప్తంగా వివరించామని తెలిపారు. ముందుగా గ్రామం లోబోనాలతోవిద్యార్థిని, విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది ఊరేగింపు నిర్వహించామని తెలిపారు. బోనాల పండుగ మన తెలంగాణా ప్రజల ఉనికిని, మన ఐకమత్యాన్ని తెలియజేస్తుందని అన్నారు. తమ విద్యాసంస్థలో అన్ని పండుగలను విద్యార్థులతోకలిసి ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు.విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ముఖ్యమేనని, మన తెలంగాణచరిత్ర కూడా విద్యార్థులు తెలుసుకోవాలనిసూచించారు. మహంకాళి అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే అని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శేఖర్ అన్నారు. పాఠశాల విద్యార్థులు శివసత్తుల శివసత్తుల మరియు పోతరాజుల వేషధారణలతో చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయుల బృందం, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మాస్టర్ మైండ్ స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ



**అక్షర విజేత గజ్వేల్ :**

జగదేవపూర్ మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్ స్కూల్ లో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ పట్లోల్లా రాఘవేంద్ర రెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ పట్లొల్ల శ్రీ కిరణ్ రెడ్డి హాజరయ్యారు.అంతకు ముందు పోతురాజులు , బోనాలు విన్యాసాలు హై లైట్ గా నిలిచాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక అయినా ఆషాడ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ బోనాల పండుగ అని చెప్పారు. ఈ పండుగను హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో , రాష్ట్రంలోని ప్రాంతాలలో పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు.మీ కుటుంబ సభ్యులకు ఆనందం విజయాలు సుఖసంతోషాలు ఆయురారోగ్యం అష్టశ్వర్యాలు ఇవ్వాలని అమ్మవారి దయ మీపై ఎల్లవేళలా ఉండాలని అలాగే మీ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ బోనాల పండుగను ఘనంగా జరపడానికి సహకరించిన పిల్లల తల్లిదండ్రులు మరియు మా పాఠశాల ఉపాధ్యాయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమన్ని ప్రిన్సిపాల్ ప్రవీణ్ , షేకర్ గీత కీలక పాత్ర పోషించారని వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రు లు తదితరులు పాల్గొన్నారు.



## సీఐటీయూ పోరాట ఫలితంగా మధ్యాహ్న భోజన కార్మికులకు సాధించుకున్న వంట పాత్రలు.

**సీఐటీయూ కన్వీనర్ సిహెచ్.ఎల్లేశ.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

సీఐటీయూ పోరాట ఫలితంగా మధ్యాహ్న భోజన కార్మికులకు సాధించుకున్న వంట గిన్నెలు, పాత్రలు, గ్యాసులు అని సిఐటియు కన్వీనర్ సిహెచ్.ఎల్లేశ తెలిపారు. ప్రభుత్వము అందజేస్తూనందుకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎంఈఓ హీర్య నాయక్ కి మధ్యాహ్న భోజన రాష్ట్ర అధ్యక్షులు ఎలమోని స్వప్నకి ఇబ్రహీంపట్నం మధ్యన భోజన కార్మికులు ఇబ్రహీంపట్నం సీఐటీయూ కన్వీనర్ సిహెచ్.ఎల్లేశ శనివారం ఇబ్రహీంపట్నం ఎంఈఓ కార్యాలయంలో అభినందనలు తెలియజేస్తూ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఈఓ కార్యాలయ సిబ్బంది, మధ్యాహన భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళ సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుంది

**మహిళలను వ్యాపారస్తులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం**

**మహిళలు ఆర్థికంగా ఎదిగాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**

**అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుంది- పరకాల ఎంఎల్ఏ రేవూరి**






**అక్షర జీవిత, సంగెం/ హనుమకొండ**

శనివారం సంగెం మండల కేంద్రంలోని శాంతి మండల మహిళా సమైక్య భవనం యందు శాంతి మండల మహిళా సమైక్య భవనము మొదటి అంతస్తులో అదనపు గదుల నిర్మాణమునకు (8లక్షల ఎంపీ నిధులతో) వరంగల్ ఎంపీ కడియం కావ్య గారితో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మహిళలు ఆర్థికంగా ఎదిగాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని అన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరకాల నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మహిళా డైరీ ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. 32 కోట్ల రూపాయలతో మహిళా భాగస్వామ్యంతో మహిళా డైరీ ఏర్పాటు చేయబోతున్నామని, మహిళలు తన సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సాహాన్ని అందజేయనున్నట్లు తెలిపారు

సంగెం మహిళా సమాఖ్యకు బస్ ను కొనుగోలు చేయడం ద్వారా నెలకు సుమారు 70వేల రూపాయలు ఆదాయం వస్తుందన్నారు.ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామని, నిధులు లేకున్నా ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 21న తొలి విడతగా సుమారు 650 కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**అక్షర విజేత రామకృష్ణాపూర్**

రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు మీడియా సమావేశంలో కార్మిక శాఖ మంత్రివర్యులు, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా మందమర్రి లోని సాయిమిత్ర గార్డెన్స్ లో క్యాతనపల్లి మున్సిపాలిటీ లో కొత్తగా శాంక్షన్ అయిన రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుంది అని తెలియజేశారు.ఈ సందర్భంగా టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ,500 రూపాయలకు గ్యాస్,200 యూనిట్ల ఉచిత కరెంటు లాంటి పథకాల అమలుకు రేషన్ కార్డు ప్రధాణిమికమైనదిగా గుర్తించి అర్హులకు నూతన రేషన్ కార్డులు ఇచ్చే బృహత్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, వీటితో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సులువుగా అందించటం వీలవుతుందని తెలియజేశారు. రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపాలిటీలో సుమారు 1500 కొత్త రేషన్ కార్డులు అప్రూవయ్యాయని, తొలి విడతగా సుమారు 650 నూతన రేషన్ కార్డులను మంత్రి 21న సోమవారం లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలియజేశారు.మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే దృష్టికి,అధికారులు దృష్టికి తెలియజేసే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తారని,తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గాండ్ల



సమ్మయ్య,పుల్లూరి కళ్యాణ్,గండి కుమార్ గౌడ్,కట్ల రమేష్,కుర్మ సురేందర్, సంఘ రవి, వెంకట్ రెడ్డి,వీరాస్వామి,రవీందర్,రామ కృష్ణ,రాంసాయి,లచ్చులు,గుర్రం శ్రీనివాస్,నగేష్,కుర్మ సిద్ధార్థ్, హరిప్రసాద్,భాస్కర్,తేజ, సాయి,మహిళా నాయకురాళ్లు పుష్ప,రాజేశ్వరి,సునీత తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు,వయోవృద్ధుల సంరక్షణ చట్టం ఎడల అవగాహన కల్పించాలి

**అక్షర విజేత, పరకాల/ హన్మకొండ**

వయోవృద్ధుల వివిధ రకాల అవసరాలు తీర్చేందుకు భారత ప్రభుత్వం తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం 2007 అమలులోకి తీసుకొచ్చిందని ,ఈ చట్టం ద్వారా వయోవృద్ధుల ప్రాణానికి, ఆస్తులకు చట్టబద్ధత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం నియమావళి 2011 ఎడల అందరూ అవగాహన కలిగి ఉండాలని పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి కే. నారాయణ అన్నారు. 'వయోవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కార మార్గాలు' అంశంపై శనివారం పరకాల ఆర్డీవో కార్యాలయంలో సమావేశం జరిగింది. పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంస్థ అధ్యక్షులు రేపాల నరసింహారాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పరకాల ఆర్డిఓ కే. నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చట్టబద్ధత కలిగిన ఈ చట్టం నియమావళి ప్రకారం తల్లిదండ్రులు వయోవృద్ధుల ప్రాణానికి ఆస్తులకు సంరక్షణ, పోషణతో పాటు భరణం అడిగే హక్కు కల్పిస్తుంది అన్నారు. ఈ చట్టం అమలుచేయుటలో భాగంగా ఆర్డిఓ ఆధ్వర్యంలో పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంస్థకు చెందిన ముగ్గురు సభ్యులతో ట్రిబ్యునల్ ఏర్పడిందని, దీని ద్వారా పరకాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన వయోవృద్ధుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి వయోవృద్ధులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల వచ్చిన ఫిర్యాదుల నుండి ఇప్పటివరకు 26 కేసులు పరిష్కరించబడ్డాయని, మరో 24 కేసులు విడతలవారీగా పరిష్కరిస్తున్నామని ఆయన వివరించారు. ప్రతి బుధ, శని వారాల్లో ఫిర్యాదులు స్వీకరిస్తూ వారి పిల్లలకు నోటీసులు పంపి కౌన్సిలింగు ద్వారా తీర్పులు ఇవ్వబడుతున్నాయన్నారు. ఈ సమావేశానికి అతిథిగా విచ్చేసిన వయోవృద్ధుల సంక్షేమ సంస్థ విద్యారణ్యపురి హనుమకొండ అధ్యక్షులు, విశ్రాంత డిఎస్పి దామెర నర్సయ్య మాట్లాడుతూ... తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం అందరూ సద్వినియోగపరచుకోవాలన్నారు. వృద్ధులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి ఆయన వివరించారు. పరకాల ఐసిడిఎస్ సిడిపిఓ స్వాతి మాట్లాడుతూ... తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007 గురించి వివిధ గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమ సంస్థ పరకాల అధ్యక్షులు రేపాల నరసింహా రాములు మాట్లాడుతూ... వయో వృద్ధుల పోషణ సంరక్షణ సాఫీగా జరగాలంటే వృద్ధులతో పాటు యువతీ, యువకులు, విద్యార్థులకు తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టం పట్ల అవగాహన కల్పించేందుకు సంస్థ కృషి చేస్తుందన్నారు. 2017 సంవత్సరంలో ఏర్పడిన పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంస్థ చేపట్టిన పలు కార్యక్రమాలను ఆయన వివరించారు. హన్మకొండ సంస్థ ప్రధాన కార్యదర్శి తీరాల యుగంధర్ మాట్లాడుతూ... తల్లిదండ్రులు వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 గురించి వివరించారు. పరకాల ఆర్డిఓ ట్రిబ్యునల్ సభ్యులు భూషి ప్రభాకర్ రెడ్డి, కోడిపాక సమ్మయ్య, సుంకర రామన్న లతో పాటు వృద్ధ మిత్ర సభ్యులు ముదురుకోళ్ల సంపత్ వివిధ ఫిర్యాదుల పరిష్కారాల గురించి వివరించారు. ఈ సమావేశంలో హనుమకొండ సంస్థ సభ్యులు నాగులదాం నరసయ్య, మార్క రవీందర్ గౌడ్, లక్ష్మీనారాయణతో పాటు పరకాల సంస్థ సభ్యులు ఎడ్ల సుధాకర్, రాఘవరెడ్డి, గుర్రం సదానందం, నర్సింగరావు, ఎస్ శ్రీనివాసాచారి బి. మొగిలయ్య, ఏకు సారయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా రాణి, ఆర్డీవో కార్యాలయ అసిస్టెంట్ శైలజలు పాల్గొన్నారు.



# సరసమైన ధరలకే చేనేత హస్తకళ వస్తువులు

**మారుమూల గ్రామాల ప్రజలను ఆకర్షిస్తున్న హస్తకళ ప్రదర్శన**
**వికారాబాద్ జిల్లా కేంద్రంలోని**
**క్లబ్ ఫంక్షన్ హాల్ లో చేనేత హస్తకళ ప్రదర్శన**
**చేనేత హస్తకళ యజమాని వికాస్**





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా కేంద్రంలోనీ క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన చేనేత హస్తకళ ప్రదర్శనలో సరసమైన ధరలకే చేనేత హస్తకళ వస్తువులు లభిస్తాయని చేనేత హస్తకళ ప్రదర్శన యజమాని వికాస్ అన్నారు. శనివారం చేనేత హస్తకళ యజమాని వికాస్ మీడియాతో మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ ప్రదర్శన వికారాబాద్ చుట్టుపక్కల ఉన్న మారుమూల గ్రామాల ప్రజలను ఆకర్షిస్తుందని అన్నారు. ఈ ప్రదర్శనలో ఆంధ్ర ప్రదేశ్, అస్సాం, బీహార్, చత్తీస్గడ్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ వివిధ రాష్ట్రాలలో చేనేత కళాకారులు తయారుచేసిన చేనేత హస్తకళ వస్తువులు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్లో లభిస్తాయని అన్నారు. ఈ అవకాశం జూలై 30 వరకే ఉందని, ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని అన్నారు. చేనేత హస్తకళ ప్రదర్శనలో దేశంలోనే వివిధ రాష్ట్రాలలో చేనేత కళాకారులచే అద్భుతమైన అల్లికలతో తయారుచేసిన సిల్క్ కాటన్ వస్త్రాలు లభిస్తాయని అన్నారు. వస్త్రాలతో పాటు, డ్రెస్ మెటీరియల్, ఆభరణాలు, పురుషులకు ఉపయోగపడే ఖాదీ వస్త్రాలతో పాటు, పరుపులు, దుప్పట్లు, టవల్స్, తదితర వస్తువులు లభిస్తాయని అన్నారు. ప్రతిరోజు ఉదయం 10బీ30 నుండి రాత్రి 9:30 వరకు ప్రదర్శన కొనసాగుతుందని, ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# కల్తీ కల్లు పేరుట గౌడు కులస్థలను వేధించడం సరికాదు

**ఆబ్కారీ శాఖ ద్వారా చేస్తున్న దాడులను వెంటనే ఆపాలి**
**కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

గత కొన్ని రోజులు గా ఎక్కడో ఒక దగ్గర జరిగిన ఘటన ను ఆధారంగా చూపి కల్తీ కల్లు పేరిట గౌడ కులస్థులను వేదించడం సరి కాదనీ కల్లు గీత కార్మిక సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్ అన్నారు. శనివారం కల్లుగీత కార్మిక సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, కల్తీ కల్లు ఘటన ఒక్క డిపో లో జరిగితే అందరి పై దాడులు చేయడం సమంజసం కాదనీ, గీత వృత్తి పై ప్రభుత్వం అబ్కారీ శాఖ ద్వారా చేయిస్తున్న దాడులను వెంటనే అపాలనీ అన్నారు.గీత వృత్తి పై ఎన్నో కుటుంబాలు ఆధారపడ్డాయనీ ,ఈ కుటుంబాలు రోడ్డున పడకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ,గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి గౌడన్న ల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కృషి చేయాలనీ అన్నారు.

# ఘనాపూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఘనంగా బోనాల ఉత్సవాలు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని ఘనపూర్ గ్రామం లో గల జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ లో ఘనంగా బోనాల ఉత్సవాలను నిర్వహించారు. శనివారం పాఠశాల చేర్మెన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ, విద్యార్థులకు చిన్నప్పటి నుండే హిందూ సంప్రదాయాన్ని అలవాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏన్ మొగులయ్య, యమ్ సంతోష్, పి నరేందర్,యండి,రహీం, బి ఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

**రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**
**ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో సమీక్ష**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ఎం.రమేష్, సంకెపల్లి సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్ లు ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశు ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా విడుదల అయిన నిధులు, వాటి వెచ్చింపు వివరాలను గణాంకాల ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని అన్నారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. కొత్త గ్రామ పంచాయతీలుగా మారిన తండాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ ను వినియోగిస్తే కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రయోగాత్మకంగా చిన్న గ్రామ పంచాయతీలలో సోలార్ విద్యుత్ విధానాన్ని అమలు చేస్తూ, క్రమంగా అన్ని స్థానిక సంస్థలకు విస్తరిస్తూ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను ఆదర్శంగా నిలపాలని చైర్మన్ సూచించారు. అదేవిధంగా నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సమీక్షా సమావేశంలో. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, చందర్ రాథోడ్, నిజామాబాద్ ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, జెడ్పీ సీఈఓలు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా, ఉమ్మడి జిల్లా సమీక్షకు హాజరైన రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్, నిజామాబాద్ సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలకు సముచిత స్థానం కల్పించాలి

**జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలకు సముచిత స్థానం కల్పించాలని వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చౌడాపూర్ వెంకటేష్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర కర్మిక శాఖ, ఉపాధి కల్పన భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్ లో వారి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు జిల్లా మహానాడు అధ్యక్షుడు చౌడాపూర్ వెంకటేష్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ,గ్రామ పంచాయతీ, ఎన్నికలలో మాలలకు సముచిత స్థానం కల్పించాలని వినతిపత్రం ఇచ్చామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి రాజు,సురేష్, రాష్ట్ర నాయకులు.అనంతరాములు, అధికార ప్రతినిధి ఆర్. రాములు,సలహాదారులు కావలి వసంత్ కుమార్, కోశాధికారి రత్నం, కో సలహాదారులు ఏబ్బనూర్ అంజిలయ్య ,సోషల్ మీడియా ఎల్ శ్రీనివాస్ , చొక్కం పేట ఆంజనేయులు, బి.యాదయ్య బషీరాబాద్ మండల అధ్యక్షులు విజయ్.బి. పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని మార్చే శక్తి గురుకే ఉంది

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్ శంకర్**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



సమాజాన్ని మార్చే శక్తి గురువుకే ఉందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ అన్నారు. నూతనంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నియామకమై వికారాబాద్ జిల్లా లో చేరిన 43 మంది ఉపన్యాసకులకు ఒక రోజు శిక్షణ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయని పరిస్థితులకనుగుణం బోధనలో వినూత్న పద్ధతులు అవలంబించా లని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యా కమీషనర్ ఇంటర్మీడియట్ విద్య లో అనేక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. కళాశాలల్లో మౌలిక వసతులకోసం నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. సైన్స్, ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులకు ఎప్ సెట్, జె ఈ ఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు తరగతి గది బోధనతో పాటు ఫిజిక్స్ వల్లా, ఖాన్ అకాడమీ ద్వారా శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన రిటైర్డ్ రీజినల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్ రంగారెడ్డి జిల్లా తూడి హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ బోధన ఒక కళ అని నైపుణ్యాలు మెరుగు పరుచుకోవడం ద్వారా అత్యుత్తమ బోధన జరుగుతుందని అన్నారు. టీచింగ్ స్కిల్స్ పైన సునిషిత విశ్లేషణ చేశారు. డా. భాస్కర యోగి మాట్లాడుతూ బోధన వృత్తి చేపట్టిన అధ్యాపకుల సమగ్ర మూర్తి మత్వం విద్యార్థులను ప్రభావితం చేస్తుందని అన్నారు. అనంతరం నూతనంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికై వికారాబాద్ జిల్లాలో పోస్టింగ్ తీసుకున్న ఉపన్యాసకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, మంజుల, మూసాఖాన్, నరేష్ చంద్రశేఖర్, పండరి నూతన అధ్యాపకులు పాల్గొన్నారు.

# రైల్వేట్రాక్ పై గుర్తు తెలియని మృతదేహం

అక్షర విజేత మల్యాల కొండగట్టు



మల్యాల మండల శివారు పుడూరు సమీపంలో రైల్వే ట్రాక్ పై మంగళవారం రాత్రి సమయంలో 55 నుండి 60 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి రైల్వేట్రాక్ పై నడుస్తున్న సమయంలో రైలు ఢీకొనడంతో మరణించినట్లు సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అతని వద్ద అడ్రస్ ఆధారాలు లభించలేదని నలుపు రంగు దేహము నలుపు రంగు పాయింటు గడుల ఫుల్ షర్టు వేసుకొని ఉన్నాడని,జిఆర్పి ఎస్ఐ మహేందర్ మంచిర్యాల ఆర్డర్ మేరకు సంపత్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.మృతుడిని గుర్తించిన వారు కాంటాక్ట్ నెంబర్: 8328512176,970 1112343 ఫోన్ చేయాలని,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## ఎర్రుపాలెం మండలంలో పర్యటించిన జాయింట్ కలెక్టర్.. శ్రీజ



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఎర్రుపాలెం మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్లు జమలాపురం, బనిగండ్లగాళ్లపాడు గ్రామాలను ఎంపిక జరిగిందని తొలుత జమలాపురం హైస్కూల్ ని ఎన్నుకొని అక్కడ స్థల పరిశీలన వసతులను ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీజ మండల పర్యటన లోభాగంగా మండల అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం స్కూలుకు సంబంధించిన అంశాలపై మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు సంబంధిత విద్యాశాఖ అధికారి మురళీమోహన్ రావు తో పలుఅంశాల పై చర్చించారు.కార్యక్రమంలో తాసిల్దార్ మన్నే ఉషా శారద, ఎంపీడీవో బి సురేందర్, ఎంపీ ఓ గంధం శ్రీలక్ష్మి, అధికారులు అనాధికారులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యం తగదు

**సంక్షేమ పథకాల అమలు గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలి**
**భీమవరం గ్రామపంచాయతీ ఎదుట ఆందోళన**
**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ నిరసన.**



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవక తవకులు జరిగాయని నిజమైన నిరుపేదలకు మొండి చేయి చూపించారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు ధ్వజమెత్తారు.ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సిపిఎం(ఐ) పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. సంక్షేమ పథకాలు అమ లులో రాజకీయ జోక్యం తగదని అర్హులైన ప్రతి పేదవాడికి పారదర్శకంగా ఇల్లు మంజూ రు చేయాలని డిమాండ్ చేశారు.లబ్ధిదారుల ఎంపిక పక్రియ సొంత పార్టీ వారికే అనుకూలంగా వ్యవహరించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలపర్చటంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు.భీమవరం గ్రామంలో అరాచక శక్తులు ప్రజాధనాన్ని లూటీ చేసిన వ్యక్తులపై నేటికీ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ప్రజాధనంతో నిర్మించుకున్న ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. డబ్బు, ధనం,దర్పంతో అరాచకాలు సృష్టించి ప్రభుత్వాసుల్ని నష్టపరిచిన అధికారులకు చీమకున్నట్లు లేదన్నారు.ప్రజాగ్రహానికి ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని,ప్రజలు తిరగబడి అధికారులను నిలదీసే దుస్థితి తెచ్చుకోవద్దని ఈ విషయంపై గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల ముందు తప్పు చేసిన వ్యక్తిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం సమ స్యలతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక గ్రామ కార్యదర్శికి అందజేశారు. కార్యక్రమంలో మండ ల కమిటీ సభ్యులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు,నల్లబోతు హనుమంతురావు, ఎర్రమల వెంకటనారాయణ రెడ్డి, దివ్వెల వీరాంజనేయులు, గొల్లపూడి నారాయణ,పోతేటి వెంకటనారా యణ రెడ్డి, మందరపు భాస్కరరావు, నల్లపరెడ్డి సీతరెడ్డి,వెంకటరెడ్డి, పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వంద మందికి అన్న ప్రసాద వితరణ




**అక్షర విజేత ఖమ్మం:**

ఖమ్మం నగరంలోని 11వ డివిజన్ వరదయ్య నగర్ లో శనివారం లయన్స్ క్లబ్ ఖమ్మం ఆధ్వర్యంలో నిరుపేదలకు, కష్టజీవులకు, శ్రామికులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కే జగదీష్ బాబు, జోన్ చైర్మన్ డాక్టర్ బి.ఎస్.రావు, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దుర్గా నాగేశ్వరరావు, ట్రెజరర్ కృష్ణమూర్తి, లయన్ కొంకిమళ్ల విశ్వేశ్వరరావు, డాక్టర్ డి పి సి రావు, వి వెంకయ్య, వి హనుమంతరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ కే జగదీష్ బాబు, డా.బీఎస్ రావు తదితర ప్రముఖులు మాట్లాడుతూ.... అన్నదానం మహాదానం అన్నారు. సమాజంలో అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నారు. ప్రపంచంలో ఎవరూ ఆకలి చావులకు గురి కాకూడదని లయన్స్ క్లబ్ భావిస్తుందన్నారు. అందుకే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం చేయడం ఒక ప్రధాన కర్తవ్యం గా భావిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం ఎదుటివారిని ఆదుకునేందుకు తమ వంతుగా కృషి చేయాలన్నదే లయన్స్ క్లబ్ ప్రధాన కర్తవ్యం అని వారు అన్నారు. పేదలకు అన్నదానం చేయడం తమకు ఎంతో ఆనందం కలిగించిందని వారు తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి లయన్స్ క్లబ్ సేవలను ప్రజలకు చేరువ చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సిపిఐ మహాసభలు

**అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన పువ్వాడ.**
**అరుణవర్ణమైన మధిర పుర వీధులు**






**అక్షర విజేత మధిర ః-**

సిపిఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభలు శనివారం పోటుప్రసాద్ నగర్(రెడ్డి గార్డెన్స్) లో ఘనంగా ప్రారంభమయ్యాయి. 20 మండలాలతో పాటు ఖమ్మం నగరం, మూడు మున్సిపాలిటీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 600 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రతినిధులంతా ఎర్రచొక్కాలు, ఎర్ర చీరలు -ధరించి రావడంతో మహాసభ ప్రాంగణం అరుణ వర్ణాన్ని పులుముకుంది. ఉ.8 గం. నుండే ప్రతినిధుల -నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. మహాసభలో ప్రారంభ సూచికగా సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్సి పువ్వాడ నాగేశ్వరరావు అరుణపతాకాన్ని ఆవిష్కరించగా, అమరవీరుల స్మారక జ్యోతిని -మహ్మద్ మౌలాన జోహార్ జోహార్ అనే నినాదాల నడుమ ప్రారంభించారు. గత మహాసభలు జరిగిన వైరా నుండి అఖిలభారత యువజన సమాఖ్య కార్యకర్తలు అమర జ్యోతిని తీసుకురాగా, సిపిఐ నాయకులు ఆ జ్యోతి ని అందుకున్నారు. మహాసభల ప్రారంభం కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు, ఎంఎల్సి నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా తదితరులు పాల్గొనగా, సంతాప తీర్మాణాన్ని సిద్దినేని కరుణ కుమార్ ప్రవేశపెట్టారు. మహాసభల -ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా వ్యవహరించిన కర్ణాటి రామ్మోహన్ రావు అధ్యక్షోపాన్యాసాన్ని చేశారు. కార్యదర్శి నివేదికను జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రవేశపెట్టారు. సభ ప్రారంభానికి ముందు -అధ్యక్ష వర్గం తీర్మాణాల కమిటీ మహాసభల స్టీరింగ్ కమిటి అర్హతల కమిటి మినిట్స్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతినిధుల ఆమోదాన్ని తీసుకున్నారు. రెండ్రోజుల పాటు జరగనున్న సభల్లో తొలిరోజు పలు తీర్మాణాలు ఆమోదం పొందాయి. వివిధ మండలాలు, పట్టణ బాధ్యులు కార్యదర్శి నివేదికపై చర్చల్లోపాల్గొన్నారు. అధ్యక్ష వర్గంగా జమ్ముల జితేంధర్ రెడ్డి, మందడపు రాణి, అజ్మీరా రామ్మూర్తి, దొండపాటి రమేష్, మేకల శ్రీనివాసరావు, ఎంగల ఆనందరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘ అధ్యక్ష కార్యదర్శులు కర్ణాటి రామ్మోహన్ రావు, కార్యదర్శి బెజవాడ రవి, బాధ్యులు ఊట్ల కొండలరావు, ఎంఎ రహీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి సలహాలు ఇస్తే తీసుకుంటాం

**అబద్ధాలు మాట్లాడితే నిలదీస్తాం**
**మాజీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామార్తి గోపి**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామ్మర్తి గోపి, రాష్ట్ర ఎన్ఎస్యుఈ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామ్మర్తి గోపి మాట్లాడుతూ గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ విచ్చలవిడిగా అవినీతి చేస్తే దానిని గమనించిన ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి తిరిగి కాంగ్రెస్ పార్టీకే అధికారం ఇవ్వడం జరిగిందని, అయినా కూడా టిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్నామనుకొని అహంకారపు పనులు చేస్తున్నారని గోపి అన్నారు. గతంలో టిఆర్ఎస్ ఎన్నో హామీలను ఇచ్చి పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు నెరవేర్చకుండా కల్లబొల్లి మాటలు చెప్పి కాలం వెల్లబుచ్చారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ ప్రజాపాలన కొనసాగిస్తూ ముందుకు వెళుతున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ ఓర్వలేక రాష్ట్రంలో హరీష్ రావు, కేటీఆర్ జిల్లాలో ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని, అందులో భాగంగానే ఇటీవల వేల్పూర్ లో గల్ఫ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితులను ఆదుకోవడం లేదని మాట్లాడడం జరిగిందని, కానీ వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ దేశాలలో ఇబ్బందులు పడుతున్న గల్ఫ్ కార్మికుల కోసం ఎన్ఆర్ఐ సెల్ ను ఏర్పాటు చేసి గల్ఫ్ బాధితులకు సహాయం అందిస్తుందని, కానీ ఎలాగైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కించపరచాలనే ఆలోచనతో ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు సహాయం అందించడం లేదని మాట్లాడడం జరిగిందని, ఆ విషయం అవాస్తవమని నిరూపిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు ఇచ్చిన సహాయ వివరాలు నీకు తెలిసేలా కనువిప్పు చేస్తామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి రెండు రోజుల ముందే పత్రిక ప్రకటన చేసి ఈనెల 17న వేల్పూర్ లో గాంధీ విగ్రహం వద్ద సాక్షాలతో వచ్చి ప్రశాంత్ రెడ్డికి కనువిప్పు చేస్తామని చెప్పడం జరిగిందని, కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు దాడి చేసే ఆలోచన లేదని, కేవలం ప్రశాంత్ రెడ్డి చెప్పిన మాటలు అవాస్తవమని అది సాక్షాలతో నిరూపించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ తీసుకుందని, కానీ ఆ సంఘటనను ఘర్షణ వాతావరణంలోకి తీసుకు వెళ్ళింది కేవలం ప్రశాంత్ రెడ్డి అని, సాక్షాలతో వస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అడ్డుకుంటే ఎక్కడికక్కడ వారు ఆగిపోవడం జరిగిందని, కానీ ఎలాగైనా ఘర్షణ వాతావరణాన్ని సృష్టించాలని దురాచారాలతో ప్రశాంత్ రెడ్డి తమ్ముడు అజయ్ రెడ్డి ఒకరోజు ముందుగానే 40 మంది టిఆర్ఎస్ గుండాలను వారి ఇంట్లో ఉంచుకోవడం జరిగిందని, ప్రశాంత్ రెడ్డికి గల్ఫ్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సహాయ వివరాలు ఇవ్వడానికి వెళ్లిన నంగి దేవేందర్ రెడ్డి పైన టిఆర్ఎస్ గుండాలు దారుణంగా దాడి చేశారని నిజానికి నంగి దేవేందర్ రెడ్డి వాస్తవాలను చెప్పడానికే వెళ్లాడని ఎందుకంటే అధికారం పోగానే ప్రశాంత్ రెడ్డి ఇంట్లో నిద్రపోతూ సమాజంలో తిరగటం లేదు వాస్తవాలు ఆయనకి తెలుసో లేదో అని వెళ్ళాడు కానీ ఒకవేళ దాడి చేయడానికి వెళ్లుంటే ఒక్కడు వెళ్లేవాడు కాదని ఒంటరిగా వచ్చిన దేవేందర్ రెడ్డి పై టిఆర్ఎస్ గుండాలు తీవ్రంగా దాడి చేయడం ఖండిస్తున్నామని రామ్మర్తి గోపి అన్నారు. ప్రశాంత్ రెడ్డికి ఆయన మాట్లాడిన మాటలపైన చిత్తశుద్ధి ఉంటే ఆయన మాట్లాడింది నిజమని ఆయన భావిస్తే ఎందుకు గాంధీ విగ్రహం దగ్గరికి రాలేదో చెప్పాలని కేవలం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సానుభూతి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం దాడి చేస్తుందని అవాస్తవాలు ప్రజలకు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే గాంధీ విగ్రహం దగ్గరికి రమ్మని చెప్పిందని రామ్మర్తి గోపి వివరించారు. గతంలో తెరాస నాయకులు చేసినట్టు అక్రమ కేసులు పెట్టించడం, ప్రతిపక్ష నాయకులకు వేధించడం చేస్తే ఒక్క తెరాస నాయకుడు కూడా రోడ్డుపై తిరగడానికి ధైర్యం చెయ్యదని, మేము ప్రజాస్వామ్య బద్దంగా పాలన సాగిస్తున్నాం కాబట్టే తెరాస నాయకులు ధైర్యాంగ తిరుగుతున్నారని అన్నారు. గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తే తీసుకుంటాము కానీ ప్రభుత్వం పై తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా బాజీరెడ్డి గోవర్ధన్ ఏదో మాట్లాడాలని మాత్రమే మాట్లాడారని ఆయనకు పూర్తిగా విషయాలపైన అవగాహన లేదని, ప్రశాంత్ రెడ్డి మాట్లాడిన మాటలు అవాస్తవమని ఆయన కూడా తెలుసు కానీ ఏదో మాట్లాడాలని మాట్లాడడం జరిగిందని, ఎంతో అనుభవం ఉన్న వ్యక్తులుగా మీరు ప్రభుత్వానికి సూచనలు చేయాలి తప్ప తప్పుడు మాటలు మాట్లాడి అవాస్తవాలను బయటకు తీసుకురావద్దని హితవు పలికారు. మరొకసారి కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు మాట్లాడితే గ్రామ గ్రామాన తరిమి కొడతామని రామార్తి గోపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, నగర మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం, డెలిగేట్ ప్రమోద్, శోభన్, జిల్లెల రమేష్, అవిన్, బోటి వినోద్ కుమార్, నరేంద్ర సింగ్, సుంకేట విశాల్ తదితరులు పాల్గొన్నారు.



# అంతరాష్ట్ర సైబర్ నిందితుడు అరెస్ట్..

**క్రెడిట్ కార్డ్ యాక్టివేషన్ పేరుతో మోసం...**
**రాపిడో కొరియర్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తుల నుండి మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డ్స్ సేకరణ...**
**దేశవ్యాప్తంగా ఎన్సీఆర్పీ పోర్టల్ నందు 60 ఫిర్యాదులు, సుమారు 50 లక్షల రూపాయల మోసాలు...**
**నిందితులకు గుర్తుతేలియని వ్యక్తుల నుండి రాపిడో ద్వారా ప్రతి లక్ష రూపాయలకు 2500 రూపాయల కమిషన్...**
**ఒక కారు, 06 మొబైల్ ఫోన్స్ స్వాధీనం...**
**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే...**



అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

క్రెడిట్ కార్డ్ యాక్టివేషన్ పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర నేరస్తున్ని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ చింతల్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ కలీం పాషా, రషీద్ అనే ఇద్దరు వ్యక్తులు చెడు వ్యసనాలకు బానిసలై ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని, కలకత్తాలో తమకు పరిచయం ఉన్న అంకిత్ అనే వ్యక్తి దగ్గర ఆన్లైన్ మోసాలు ఎలా చేయాలో నేర్చుకున్నారు. అంకిత్ ఆర్బిఎల్ క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు కలీం, రషీద్ లకు పంపగా, వారు కస్టమర్ కేర్ నుండి మాట్లాడినట్లు నమ్మించి బాధితులకు ఏపీకే లింక్ పంపేవారు. వారు పంపిన ఏపీకే లింకును బాధితులు క్లిక్ చేసి ఇన్స్టాల్ చేసిన వెంటనే అంకిత్ వారి ఫోన్లను హ్యాక్ చేసి క్షణాల్లో బాధితుల క్రెడిట్ కార్డులోని డబ్బులతో ఈ-కామర్స్ ద్వారా కొనుగోలు జరిపేవాడు. అంకిత్ చెప్పినట్లు చేసినందుకు కలీం, రషీద్ ఇద్దరికీ లక్షకు రూ. 2500 చొప్పున గుర్తు తెలియని వ్యక్తుల పేరిట రాపిడో కొరియర్ ద్వారా డబ్బులు పంపేవాడు. అంకిత్ వీరిద్దరితో వాట్సాప్ ద్వారా మాత్రమే మాట్లాడుతూ.. క్రెడిట్ కార్డుదారుల వివరాలు, సిమ్ కార్డులు, మొబైల్ ఫోన్లు ప్రతి రోజులకు ఒకసారి గుర్తు తెలియని వ్యక్తుల పేరిట రాపిడో కొరియర్ ద్వారా పంపుతూ తిరిగి వెనక్కి తీసుకునేవాడు. ఈ క్రమంలో సిరిసిల్లకు చెందిన సురేష్ అనే వ్యక్తి నిందితుల చేతిలో మోసపోయి, సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతికత ఆధారంగా శనివారం హైదరాబాదులో సలీం పాషాను అరెస్టు చేశారు. నిందితుని వద్ద నుండి ఒక కారు ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు, నిందితులపై దేశవ్యాప్తంగా ఎన్.సి.ఆర్.పి పోర్టల్ లో 60 ఫిర్యాదులు వచ్చాయని, అలాగే నిందితులు సుమారు రూ.50 లక్షల మోసాలకు పాల్పడ్డారని జిల్లా ఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి నిందితులను అతి త్వరలో పట్టుకుంటామన్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితుని పట్టుకున్న సైబర్ ఆర్.ఎస్.ఐ జునైద్, సిబ్బంది గంగారెడి, కిట్టు, మహేష్, శీకాంత్ రెడి, శ్రీనివాస్ లను ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

# సొంత గ్రామంపై ఎన్ఆర్ఐ అభిమానం

పాలెంలో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



అక్షర విజేత, మోర్తాడ్ :

మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన ఎనుగందుల సాయినాథ్ క్రీడా దుస్తులను శనివారం పంపిణీ చేశారు. 69 జతల సుమారు 30 వేల రూపాయలు విలువ గల క్రీడా దుస్తులను అందించారు. అమెరికాలో సాయినాథ్ ఉపాధ్యాయ వృత్తి కొనసాగుతున్నారని చిన్న వయసులో సమాజ సేవ చేయటం ఎంతో గొప్ప విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాలరావు అభినందించారు. సాయినాథ్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షి%శీ%చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్ కుమార్, నరసింహస్వామి, రాజేందర్, త్రివేణి, మమత, రాజేశ్వరి, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జారె



అక్షర విజేత ములకలపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతిలబ్ధిదారునికి రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల ఎంతగా కట్టుబడి ఉందో మళ్లీ ఒకసారి చాటిచెప్పింది ఇందులో భాగంగా ములకలపల్లి మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమంలో. శాసనసభ్యులు జారె ఆదినారాయణ. నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎంతో కాలంగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న అనేక మంది పేద కుటుంబాలకు.కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరగడం సంతోషంగా ఉందన్నారు రాబోయే మూడు సంవత్సరాలలో మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని దీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా నియోజకవర్గస్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు..**
**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.**
**అన్ని పథకాల అమలు మహిళల పేరునే.**
**-ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే.**






అక్షర విజేత వైరాః-

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, వైరా మార్కెట్ యార్డ్ లో శనివారం నిర్వహించిన వైరా నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని పథకాలు మహిళల పేరునే అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరంట్, వడ్డీ లేని రుణాలు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, రైతు రుణమాఫీ, రైతు భీమా, రైతు భరోసా, రాజీవ్ ఆరోగ్య శ్రీ తో 10 లక్షల వరకు ఉచిత వైద్యం లాంటి ఎన్ని కార్యక్రమాలు చేపట్టామన్నారు. వైరా నియోజకవర్గంలో 200 కోట్లతో సిమెంట్ రోడ్డులు నిర్మించామన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా సాగునీరు అందిస్తున్నామన్నారు. రూ. 125 కోట్లతో యంగ్ ఇండియా స్కూళ్ళు, వంద పడకల ఆసుపత్రి లాంటి అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తామన్నారు.

వైరా నియోజకవర్గ పరిధిలో మహిళల ఆర్థికాభివృద్ధి కి 15 స్త్రీ టీ సెంటర్లు, షీరాక్స్ సెంటర్లు 3, ఆర్టీసీ అద్దె బస్సులు 5, వివిధ రకాల యూనిట్ లు మహిళా సంఘాలకు అందజేశామన్నారు.

వైరా నియోజకవర్గ పరిధిలో 702 మహిళా సంఘాలకు 77.05 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 4.83 కోట్ల 26 వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామన్నారు. ప్రమాద భీమా క్రింద 60 లక్షలు, 42 లక్షల లోన్ భీమా మంజూరు చేశామన్నారు.నియోజకవర్గ పరిధిలో కొత్తగా 3855 రేషన్ కార్డులు జారీచేసినట్లు, 10882 మంది సభ్యులను కొత్తగా చేర్చడం జరిగినట్లు తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్, 2024 నుండి సెప్టెంబర్, 2024 వరకు వైరా నియోజకవర్గ పరిధిలోని 3796 సంఘాలకు 37960 మంది సభ్యులకు 4.24 కోట్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నారు. మహిళా క్యాంటీన్ లు, స్త్రీ టీలు మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీరాక్స్ కేంద్రాలు, యూనిఫామ్ స్టిచ్చింగ్, కామన్ సర్వీస్ సెంటర్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల అభివృద్ధి పనులతో ఆర్థికంగా నిలద్రొక్కుకొని, అంచెలంచెలుగా ఎదిగేటట్లు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.

కొత్త రేషన్ కార్డుల క్రింద జిల్లా వ్యాప్తంగా 19690 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, కొత్తగా 62428 మంది కుటుంబ సభ్యులను రేషన్ కార్డుల నందు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో వడ్డీ లేని రుణాలు, లోన్ భీమా, ప్రమాద భీమా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిఆర్డీవో సన్యాసయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అదనపు డిఆర్డీవో జయశ్రీ, వైరా మునిసిపల్ కమీషనర్ వేణు, నియోజకవర్గ తహసీల్దార్ లు, ఎంపిడివో లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంచే జారీచేయనైనది.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేద్దామన్న మాజీ ఎమ్మెల్యే చల్లా



అక్షర విజేత, ఆత్మకూరు దామెర/హన్మకొండ

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం ఆత్మకూర్ మండలం అగ్రంపాడ్ గ్రామ శివారులోని జీఆర్ఎస్ గార్డెన్స్ లో ఆత్మకూరు మరియు దామెర మండలాల ముఖ్యకార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే ఆ పార్టీకి గుణపాఠం చెబుతారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్తలు సైనికుడిలా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రెండు మండలాల ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు,దామెర మండలాల మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో రూ.26 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- లబ్ధిదారులకు అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి**
**-పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తదితరులు**





అక్షర విజేత ఖమ్మంః-

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 26 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 80 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక శ్రద్ధతో వేగవంతంగా చెక్కులు మంజూరవుతున్నాయని అన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని చెప్పారు. అర్హులంతా సీఎంఆర్ఎఫ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పరికపల్లి శ్రీను, కాంపాటి వెంకన్న, ఎయిర్ టెల్ నరసింహారావు, షేక్. మాజీద్, మెండే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అక్షర విజేత, మోర్తాడ్ :



కమ్మరపల్లి మండలంలోని హాస కొత్తూరు గ్రామానికి చెందిన ఇరగదిండ్ల శంకర్ అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడని కమ్మర్పల్లి ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి కమ్మర్పల్లి శివారులోని దేవి గుడి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మోటార్ సైకిల్ పై వెళుతున్న శంకర్ తలకు చెయ్యికి కాళ్ల కు బలమైన గాయాలు తగిలాయని ఎస్సై తెలిపారు. తీవ్రంగా గాయపడిన శంకర్ ను హుటాహుటిన నిజామాబాద్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందాడని మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అమరుల త్యాగాలు వృధా కావు

**సిద్ధాంత పరుడు ఎర్రజెండా అమరునికి**
**అశ్రునివాళి అర్పించిన ప్రజలు**
**సిపిఎం సీనియర్ నాయకులు రాచమళ్ళ రామస్వామి మృతి**
**ఈ ప్రాంత ఎర్రజెండా ఉద్యమానికి పెద్ద దిక్కు కోల్పోయింది**





అక్షర విజేత గరిడేపల్లి

అమరుల త్యాగాలు వృధా కావని, నిజాయితీతో మంచి ఆశయంతో ప్రజాసేవ చేసిన నాయకులను ఈ చరిత్ర ఎన్నడూ మరవదని , మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ రాచమళ్ళ రామస్వామి శనివారం మృతి చెందారు. రామస్వామి మృతి పట్ల సంతాపం ప్రకటించి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అశ్రు నయనాల మధ్య ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి రాచమళ్ళ రామస్వామి ఎనలేని సేవ అందించారని, పార్టీ ఈ ప్రాంతంలో ఒక పెద్ద దిక్కును కోల్పోయిందని ఆయన తెలిపారు. రామస్వామి ప్రజా సమస్యల పట్ల వెంటనే స్పందించే నాయకుడని, కేవలం పెత్తనం చేయడం కోసం కాకుండా ప్రజలకు, సమాజానికి అంకిత భావంతో పనిచేయడం ఆయన ప్రధాన లక్షణమని పేర్కొన్నారు. చివరి వరకు ఎర్రజెండాను నమ్ముకుని ప్రజలకు సేవలు అందించడమే కాక ఎర్రజెండా అభివృద్ధికి సహకారాన్ని అందించారని తెలిపారు. రామస్వామి రాయినిగూడెం గ్రామ సర్పంచ్ గా రెండుసార్లు పనిచేశారని, 1981 నుండి 1988 వరకు, 1995 నుంచి 2000 వరకు ఆయన రాయినిగూడెం ఉమ్మడి గ్రామపంచాయతీకి సర్పంచిగా సేవలందించారని తెలిపారు. అంతేకాక సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులుగా, గొర్లు, మేకల పెంపకం దార్ల సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సభ్యులుగా ఆయన పనిచేశారని తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామస్వామి ఇంత త్వరగా ప్రజలందరికీ దూరమవుతారని తాను ఊహించలేదన్నారు. ప్రజలందరికీ న్యాయం చేసేది ఎర్రజెండా అని బలంగా నమ్మే వ్యక్తుల్లో ఆయన ఒకరని అభిప్రాయపడ్డారు. ప్రకృతి సంపదంత అందరికీ అందాలనే ఎర్ర జెండా సిద్ధాంతాన్ని ఆయన ముందుకు తీసుకెళ్లాడని తెలిపారు. పేద ప్రజలందరికీ కడుపునిండా తిండి, ఒంటినిండా బట్ట, ఉండటానికి ఇల్లు, బ్రతికేందుకు స్వేచ్ఛ, ఉపాధి, చదువు అందించే లక్ష్యం ఉన్న ఒకే ఒక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆ ఎజెండాతోనే ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి రామస్వామి సేవలందించారని తెలిపారు. ప్రకృతి ఇచ్చిన సంపద కొద్ది మంది మాత్రమే అనుభవించి మెజారిటీ ప్రజలు ఇబ్బందులు పడవద్దనే లక్ష్యంతో ఎర్రజెండా ఉద్యమం నేటికీ ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. ప్రపంచంలో అధికారంలో ఉన్న ప్రాంతంలో ఎర్రజెండా వీటన్నిటిని అక్కడ అమలు చేస్తుందని ఆయన తెలిపారు. నిజాయితీ, మంచి ఆశయం కోసం పనిచేసే అతి కొద్ది మంది నాయకుల్లో రాచమళ్ళ రామస్వామి ఒకరని ఆయన కొనియాడారు. ఎంతోకాలంగా ఎర్రజెండా కోసం పనిచేస్తున్న రామస్వామి ఎన్నో నిర్బంధాలను, దాడులను ఎదుర్కొని భయపడకుండా ఎర్రజెండా కోసం పనిచేస్తూ ప్రజల కోసం అంకిత భావంతో సేవలు అందించారని తెలిపారు. ఎంతో విశ్వాసంతో ఎర్రజెండాను నమ్ముకుని ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని సేవ అందించి ఎర్రజెండా చరిత్ర పుటలలో తనకంటూ ఒక పేజీని ఏర్పాటు చేసుకున్న రామస్వామి మృతి ఈ ప్రాంత ఉద్యమానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. రామస్వామి ఆశయాలను సాధించిన రోజే ఆయనకు ఘనమైన నివాళి అందించినట్లు అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన సాధన కోసం ప్రతి ఒక్క కమ్యూనిస్టు అంకిత భావంతో పనిచేయాలని ఆయన కోరారు. అనంతరం రాజకీయాలకతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజల మధ్య రామస్వామి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోశెట్టి యాదగిరిరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగర పాండు, ములకలపల్లి రాములు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, ఎస్.కె యాకూబ్, అనంత ప్రకాష్ ఒట్టేప్పు సైదులు దుగ్గి బ్రహ్మం, పోసపోయిన హుస్సేన్, బాలు నాయక్, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లావుల రాములు నేరేడుచర్ల మాజీ ఎంపీపీ సైదులు గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య దోసపాటి బిక్షం దోసపాటి సుధాకర్ బోయిళ్ళ అర్జున్ బొల్లిపల్లి శ్రీనివాస్ యానాల సుశీల జుట్టు కొండ కళమ్మ యమ గాని వెంకటేశ్వర్లు రావిరాల శీను మీసాల మట్టయ్య పటాన్ మై బెల్లి శ్రీను, శీలం శ్రీను,

మండవ సైదులు, పాశం వెంకటనారాయణ మాజీ సర్పంచ్ దేవదానం మాజీ ఎంపీటీసీ సందీప్ తో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, సిపిఎం పార్టీ మండల నాయకులు, ప్రజలు, కుటుంబ సభ్యులు తదితరులు

## వాణీనికేతన్ హైస్కూల్ లో ఘనంగా బోనాల సంబరాలు



అక్షర విజేత ఇల్లంతకుంట:

మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్లో బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో శనివారం ఏర్పాటుచేసిన బోనాల కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థులు బోనాలు ఎత్తుకొని పాఠశాల నుండి బస్టాండ్ మీదుగా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. పోతరాజుల విన్యాసాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అబ్బురపరిచాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి, రాజు, సుమంగళి, శోభ, సునంద, రేఖ, కళ్యాణి, రేణుక, లావణ్య, మహాలక్ష్మి, జలజ, మౌనిక,రేణుక, శాంత, పద్మ, సునీత, శామీమా లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్ల ద్వారా దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్య.

**దివ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు అందరు సద్వినియోగం చేసుకోవాలి.**
**జిల్లా సిఎంఓ కమ్యూనిటీ మొబలైజింగ్ అధికారి బి.వెంకటేష్.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం పరిధిలోని శేరిగూడ గ్రామంలో ఇంటి వద్ద విద్యకు సంబంధించి జిల్లా సిఎంఓ కమ్యూనిటీ మొబలైజింగ్ అధికారి బి.వెంకటేష్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సీఎంఓ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలు కూడా నివాసానికి దగ్గరలో ఉన్న పాఠశాలలో చేర్పించి వారికి మధ్యాహ్న భోజనము, పాఠశాల యూనిఫామ్ ఇవ్వడం జరుగుతుంది, దానితోపాటు పాఠశాలకు వచ్చినట్లయితే ఎస్కార్ట్ అలయన్స్ కూడా మంజూరు చేయడం జరుగుతుంది. కావున తల్లిదండ్రులతోపాటు ఈ పిల్లలను చాలా శ్రద్ధగా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉన్నదని తెలిపారు. ఇలాంటి పిల్లలను పాఠశాల వాతావరణంలో ఉంచినట్లయితే పిల్లల్లో కొంతవరకు ఉరట కలిగించిన వాళ్ళం అవుతామని తెలిపారు. దీని ద్వారా పిల్లలందరిలో కలిసిన ఆనందంతో మానసిక ఉల్లాసంగా ఉండడానికి దోహద పడుతుందని తెలిపారు. దివ్యాంగ పిల్లలకు సంబంధించి ప్రభుత్వము చాలా పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయించి భవిత సెంటర్ల ద్వారా దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని తెలిపారు. దివ్యంగా విద్యార్థులకు ప్రభుత్వం అలీమ్ కో క్యాంపు ద్వారా అసెస్మెంట్ చేసి వారికి కావలసిన ఉపకరణాలను అందిస్తున్నారు. కావున ఇలాంటి అవకాశాన్ని మండలంలో ఉన్నటువంటి దివ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్ పి.రమేష్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ పంపిణి



అక్షర విజేత, దుండిగల్ :-

యూత్ ఫర్ సేవ మరియు సర్వీస్ నౌ సహకారంతో బౌరంపేట మరియు మల్లంపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 200 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పెద్ద బాలశిక్ష,నోట్ బుక్స్, కంబాక్స్ అందచేశారు బీజేపీ జిల్లా అధ్యక్షులు భౌరంపేట మాజీ సర్పంచ్ డా. ఎస్ మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల కు పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ ఏదో ఒకటి సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు త్వరలో అందరికి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరీ కృష్ణారెడ్డి యూత్ ఫర్ సేవ స్థానిక వాలంటీర్లు సతీష్ రంగంపేట మరియు కార్తీక్ ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాంరెడ్డి,రమేష్, తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు స్థానిక నాయకులు ఎంబరి ఆంజనేయులు,ఎం అతీష్ బాబు,అందె అశోక్,నర్సింగ్, నవీన్ మరియు గ్రామస్థుల చేతుల మీదుగా పాఠశాల ఉపాధ్యాయులు సమక్షంలో పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు

## చినుకు పడితే చిత్తడే

**ధరూర్ మండల కేంద్రంలోని రోడ్డు పరిస్థితి అధ్వానం**
**అధికారులు స్పందించి వెంటనే రోడ్డును బాగు చేయాలంటున్న ప్రజలు**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా ధారూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డు అద్వానంగా మారి నడవడానికి వీలు లేకుండా తయారైంది. అటు నుండి వెళ్లే వాహనదారులు, పాదచారులు చిత్తడిగా మారిన రోడ్డుపై జారిపడి క్రింద పడిపోవలసిన పరిస్థితి దాపురించిందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వర్షం పడితే చిత్తడిగా మారుతున్న అంబేద్కర్ చౌరస్తా దగ్గర రోడ్డును బాగు చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# హక్కుల కోసం రైతులు ఐక్యంగా ఉద్యమించాలి

**వ్యవసాయ కూలీలకు భూమిలేని నిరుపేదలకు ఇన్సూరెన్స్ కల్పించాలి**
**డివైఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ రావు డిమాండ్**



అక్షర విజేత ఎర్రుపాలెం:

భూమి లేని నిరుపేదలు వ్యవసాయ కూలీలు తమహక్కుల సాధనకై సమిష్టిగా కలిసి రావాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ రావు పిలుపునిచ్చారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గామాసు జోగయ్య అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి విచ్చేసిన మద్దాల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలు,పేదల సమస్యల పరిష్కార మార్గం చూపకుండా నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయమన్నారు.రెక్కల కష్టం చేసుకునే దినసరి కూలీలను ఆదుకునే దిశగా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఏడాదికి 12 వేల రూపాయలు ప్రతి కుటుంబంలోని ప్రతి మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ కష్టజీవులను మోసం చేశారని దుయ్యబట్టారు. సమాజంలో మహిళలను, మహిళకూలీలపట్ల వివక్షత కొనసాగుతుందని దాన్ని నిర్మూలించి ప్రభుత్వమే చట్ట ప్రకారం కూలి రేట్లు నిర్ణయించే బాధ్యత వహించాలన్నారు. ఇది రైతు కూలీల మధ్య సమస్యగా వదిలేశారని తదనుగుణంగా రైతు పండించే పంటకు గిట్టుబాటు ధరల నిర్ణయించి అమలు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని, పురుగుమందుల ధరలు ఎరువుల ధర విపరీతంగా పెంచి చెస్ ల రూపంలో అధిక పన్నులు వసూలు చేసి రైతులను దివాలా తీయించి కార్పొరేట్ శక్తులకు దోశ పెట్టే ప్రయత్నంలో భాగంగానే రైతు కూలీలకి ఉన్న చట్టాలను ప్రభుత్వాలు అమలు చేయకుండా కార్పొరేట్ శక్తుల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని విమర్శించారు.పేదలు వ్యవసాయ కూలీలకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలన్నారు. రైతులను దోపిడీ చేసే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రతి ఒక్క రైతు సోదరులు,వ్యవసాయ కూలీలు కలిసికట్టుగా సమిష్టిగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం వ్యవసాయ సంఘం గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా షేక్ ఇమాంబి, కార్యదర్శిగా గంధసిరి కృష్ణవేణి ఎన్నుకోగా కమిటీ సభ్యులుగా బంగారమ్మ,త్రివేణి, శ్రీనివాసరావు,నాగమణి, పద్మ, కుమారి తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు

# గణపురం ఆదర్శ మోడల్ పాఠశాలలో మాక్ ఎలక్షన్స్

**నో బ్యాక్ డే సందర్భంగా**
**గోరింటాకు ఉత్సవం ప్రిన్సిపాల్ తిరుపతి**



అక్షర విజేత, గణపురం:

గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో శనివారం నోబ్యాగ్ డే సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి సత్య, ధర్మ ,శాంతి, అహింస అని నాలుహౌజులుగా ఏర్పాటు చేసుకొని గోరింటాకు ఉత్సవం నిర్వహించడం జరిగిందనిమోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతితెలిపారు.అదేవిధంగాతెలంగాణ లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగబోతున్న వేళ జయశంకర్ భూలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ పాఠశాల విద్యార్థులకు ప్రజాస్వామ్యం ఎన్నికల పట్ల అవగాహన కోసం హెడ్ బాయ్ హెడ్ గర్ల్ లను మాక్ ఎలక్షన్ పద్ధతిలోఎన్నికలు 23 7 2025 బుధవారం రోజున నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు.ఇందులో భాగంగా పోటీ చేస్తున్న 10 మంది విద్యార్థుల కు గుర్తులను కేటాయించి ఎన్నికల ప్రచారం తమ తమ గుర్తులతో చేసారు.ఈ సందర్భంగా విద్యార్థులలో ప్రజాస్వామిక విలువలు నాయకత్వపు లక్షణాలు పెంపొందిచడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు.రిటర్నింగ్ ఆఫీసర్ గా సాయి శివాని ఎన్నికల నిర్వహణ అధికారులుగా కీర్తన, శ్రీ విద్య, జాహ్నవి,అర్జున్ ఎన్నికలను ఈ ఎన్నికలలోపోటీ చేస్తున్న అభ్యర్థుల కు కేటాయించిన గుర్తులుజశ్వంత్ బాట్ గుర్తు,వంశీ క్రిష్ణ ఫ్యాన్ గుర్తు,సిద్ధార్థ బంతి గుర్తు,విగ్నేష్ మామిడి పండు,సంజయ్ షూగుర్తు,అపర్ణ మొక్క గుర్తు,హారిక కుర్చీ గుర్తు, రచన టోపీ,నవ్య వాటర్ బాటిల్, సింధూజ గ్లాసు గుర్తు,గా కేటాయించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

# మల్లన్న సాగర్ ముంపు బాధితులను ఆదుకోవాలి

## ముఖ్యమంత్రికి సిఐటియు బహిరంగ లేఖ

**అక్షర విజేత గజ్వేల్:**

మల్లన్న సాగర్ గ్రామమైన ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామానికి చెందిన తీగుళ్ల ఐలయ్య మృతి చెందడంతో అతని కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ఐలయ్య వారి కుటుంబానికి పూర్తి స్థాయిలో ప్యాకేజీ రాకపోవడంతో గత కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురై మనోవేదనతో మృతి చెందారని అతని మృతి చెందుతున్న చివరి సమయంలో వారి కుటుంబానికి రావాల్సిన ప్యాకేజీ రాలేదని మనోవేదన చెందినారని కుటుంబ సభ్యులు తెలుపుతున్న సందర్భం వర్ణనాతితమన్నారు.ముగ్గురు కుమారులు స్వామి,కనకయ్య , రమేష్ లు ఉండగా ఉపాధి నిమిత్తం గజ్వేల్ లో భవన నిర్మాణ రంగములో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కొరకు వారికి సంబంధించిన భూములు ఇల్లు పూర్తిగా పోవడంతో అనాధలైనారు. వారికి రావలసిన ప్యాకేజీలు ముగ్గురు కుటుంబ సభ్యులలో ఇద్దరికీ మాత్రమే ప్యాకేజీలు వచ్చి మూడవ కుమారునికి ప్యాకేజీ నిమిత్తం ప్రభుత్వం నుండి వచ్చిన చెక్కు బ్యాంకు అధికారుల దగ్గరకు పోతే చెల్లదని చెప్పినారు. ఆ రోజు నుండి గత 8 సంవత్సరాలుగా అధికారుల చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోగా కుటుంబము మనోవేదనకు గురై అతని తండ్రి చనిపోయినారని కుటుంబ సభ్యులు తెలిపినారు. ప్రాజెక్టు భూసేకరణ సమయంలో ముంపు గ్రామాల ప్రజలు ఇక్కడ పంట పండించే భూములు ఉన్నవని ఇక్కడ ప్రాజెక్టు నిర్మించవద్దని ఒకవేళ తప్పని పరిస్థితులలో ప్రాజెక్టు నిర్మించినట్లయితే మాకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని అనేక పోరాటాలు చేసినారు ఆ పోరాటాలకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు ప్రత్యక్షంగా పరోక్షంగా మద్దతు తెలిపినారు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఏటిగడ్డ కిష్టాపూర్ లో రెండు రోజుల దీక్ష చేసి సంఘీభావం తెలిపినారు మల్లన్న సాగర్ బాధితులకు అన్యాయం జరిగిందని సిద్దిపేట నియోజకవర్గంలోని రంగనాయక సాగర్, గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపోచమ్మ సాగర్ బాధితులకు ఎకరాకు 12 లక్షలు బిఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని దుబ్బాక నియోజకవర్గం లోని మల్లన్నసాగర్ బాధితులకు ఎకరాకు ఆరు లక్షలే ఇస్తుందని ఇది అన్యాయమని మాట్లాడినారు ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లలో జరిగిన బహిరంగ సభలలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మల్లన్న సాగర్ ముంపు గ్రామాలకు జరిగిన అన్యాయం గురించి మాట్లాడినారు దానితో ముంపు గ్రామాల ప్రజలకు భరోసా కలిగింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ ముంపు గ్రామాల వైపు ప్రభుత్వం గానీ అధికారులు గాని కన్నెత్తి చూడడం లేదు దీనితో ముంపు గ్రామాలలోని పరిహారము ప్యాకేజీలు రానివారు చెక్కులు వచ్చి చెల్లకుండా అయిన బాధితులు ఎదురుచూస్తున్నారు. న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించిన వారికి అనుకూలముగా తీర్పులు వచ్చిన వాటిని ప్రభుత్వ అధికారులు అమలు చేయడము లేదు గత ప్రభుత్వం చెప్పిన గుడికి గుడి, బడికి బడి లేదు కాలనీలో మౌలిక వసతులు లేవు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ముంపు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వారి మంత్రిమండలిలో చర్చించి ముంపు గ్రామాల ప్రజలను ఆదుకోవడానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటన చేయాలని వారిని ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ముంపు గ్రామ ప్రజలు ఐక్య పోరాటాలు చేసి సాధించుకుంటామని హెచ్చరించినారు.

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తల్లి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న లకావత్ గిరిబాబు



**అక్షర విజేత భద్రాద్రి-కొత్తగూడెం-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు తల్లి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించినారు ఈరోజు వారి దశదిన కర్మ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ పాలుదాస్ కృష్ణమూర్తి , బీఆర్ఎస్ పార్టీ మాజీ జూలూరుపాడు మండల చావా వెంకట రామారావు , మండల నాయకులు భూక్యా దేవిలాల్ నాయక్, గుమ్మడి మహేష్, బుడిబుడి ప్రభాకర్, పోతురాజు రామారావు, కాసిమాళ్ళ కమలాకర్, బుడిపుడి ప్రతాప్, వేమూరి అనిల్ కుమార్ మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్ స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ



**అక్షర విజేత గజ్వేల్ :**

జగదేవపూర్ మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్ స్కూల్ లో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ పల్లోల్ల రాఘవేంద్ర రెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ పల్లోల్ల శ్రీ కిరణ్ రెడ్డి హాజరయ్యారు.అంతకు ముందు పోతురాజులు , బోనాలు విన్యాసాలు హై లైట్ గా నిలిచాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయినా ఆషాడ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ బోనాల పండుగ అని చెప్పారు. ఈ పండుగను హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో , రాష్ట్రంలోని ప్రాంతాలలో పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు.మీ కుటుంబ సభ్యులకు ఆనందం విజయాలు సుఖసంతోషాలు ఆయురారోగ్యం ఐశ్వర్యాలు ఇవ్వాలని అమ్మవారి దయ మీపై ఎల్లవేళలా ఉండాలని అలాగే మీ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ బోనాల పండుగను ఘనంగా జరపడానికి సహకరించిన పిల్లల తల్లిదండ్రులు మరియు మా పాఠశాల ఉపాధ్యాయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమన్ని ప్రిన్సిపాల్ ప్రవీణ్ , షేకర్ గీత కీలక పాత్ర పోషించారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రు లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలి

**ప్రజా పాలనలో అర్హులందరికీ రేషన్ కార్డులు**
**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలందరూ కాంగ్రెస్ వైపే ఉండాలి**
**కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల నాయకుడు అశోక్ ముదిరాజ్**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



నవాబ్ పేట్ మండల పరిధిలోని బీసీలందరూ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు అశోక్ ముదిరాజ్ అన్నారు. సోమవారం నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు అశోక్ ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు 42 శాతం రాజకీయ, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించినందుకు బీసీలందరూ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నెరవేర్చుకున్నారని, బీసీల హృదయాల్లో చిరస్థాయిగా వారి స్థానం ఉంటుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలందరూ మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఘన విజయం అందించాలని అన్నారు. 32 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లనీ 23 శాతానికి తగ్గించి బీసీల నడ్డి విరిచిన బిఆర్ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కాలని, బిజెపి పార్టీ బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూసి కేంద్రంలో గద్దెనెక్కి బీసీల పై కపట ప్రేమ చూపిస్తుందని అన్నారు .దమ్ముంటే దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేసి చూపించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, ప్రస్తుతమున్న ప్రజా పాలన లో అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం ఆలోచించే పార్టీ అని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య నవాబ్ పేట్ మండల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.

## బోర్ వెల్, మోటారు బిగించిన భారతీయ జనతా పార్టీ నాయకులు



**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మండలంలోని ముస్కానిపేట గ్రామములో శనివారం కేంద్ర హోంమ్ శాఖ సహాయక మాత్యులు %ఉకరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చొరవతో బోరెవెల్ వేయడం జరిగింది . మంత్రి దగ్గరకు వెళ్లి శక్తి కేంద్ర ఇంచార్జ్ ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి బూత్ అధ్యక్షులు శిరవేణి అంజయ్య, సామ రమణారెడ్డి ఆధ్వర్యములో పోచమ్మ గుడి దగ్గర బోరెవెల్ గురించి,పోచమ్మ గుడి దగ్గర నీటి సదుపాయం గురించి చర్చించి నిధులు తీసుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్,మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్,సీనియర్ నాయకులు కోమటిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కట్టపెల్లి మల్లారెడ్డి, దాసరి శ్రీను, తిప్పరపు రాము, తిప్పరపు భాస్కర్,ఒరగంటి కర్ణాకర్, పొనవేణి రాజు, క్రియాశీల సభ్యులు పిసకాశి అనిల్, బూత్ అధ్యక్షులు పిల్లి గోపి, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పందుల సమస్యతో ప్రజలు ఇబ్బందులు



**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మండల కేంద్రంలోని 7వ వార్డులో కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో మురికి నీరు నిలిచిపోయి మురికి అడ్డాలుగా మారిపోయాయి. మురికి నీటిలో పందులు స్వేచ్ఛగా సంచరిస్తూ చుట్టుపక్కల ప్రాంతాలను దుర్గంధంగా మార్చుతున్నాయి.ఈ మురికి పరిస్థితుల కారణంగా దోమలు విపరీతంగా పెరిగి, స్థానికంగా వైరల్ జ్వరాలు వ్యాపిస్తున్నాయి. దాదాపు ప్రతి ఇంట్లో ఒక్కరికి అయినా జ్వరాలు వస్తున్నాయని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు ఇప్పటికే స్థానిక అధికారులను అనేక మార్లు అప్రమత్తం చేసినప్పటికీ, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, పందుల ఉనికిని నియంత్రించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ప్రతి ఒక్క పేదవాడికి ఇల్లు మంజూరు చేస్తాంటి ఎమ్మెల్యే కాంతారావు**



**అక్షర విజేత బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులను జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 4762 నూతన రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని,14707 నూతన వ్యక్తులను రేషన్ కార్డులో చేర్చడం జరిగిందన్నారు. ఈ కేవలం రేషన్ కార్డులు మాత్రమే కావని ప్రతి ఒక్క సంక్షేమ పథకానికి ఉపయోగపడతాయని తెలిపారు. రేషన్ కార్డులు రానివారు నిరాశ చెందవద్దని, ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియని, ఎవ్వరైనా మీరు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లులను నియోజకవర్గంలో ప్రతి ఒక్క పేదవాడికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. నియోజకవర్గంలో ఒక్క పూరి గుడిసె కూడా ఉండకుండా అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో చేయలేని పనిని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే రేషన్ కార్డు పంపిణీ చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల అభివృద్ధిలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, మండల ప్రత్యేక అధికారి నాగేష్, తాహసిల్దార్ వేణుగోపాల్, ఆర్ఐ రవీందర్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు, స్వయం ఉపాధి సంఘాల మహిళలకు ఉచితం హెల్త్ క్యాంప్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు, స్వయం ఉపాధి సంఘాల మహిళలకు స్మార్ట్ ఈషా హాస్పిటల్, సంరక్షణ హాస్పిటల్, ప్రభుత్వ హాస్పిటల్ సౌజన్యంతో ఉచితం హెల్త్ క్యాంప్, మహిళ సంఘాలవారు స్వయంగా తయారుచేసిన ప్రొడక్ట్స్ వస్తువుల షాప్స్ నిర్వహణ మేళా, ఇంకా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పారిశుద్ధ కార్మికులకు బీపీ, షుగర్, ఇతర వ్యాధుల గుర్చి నిర్ధారించుకోవడం, చికిత్సలను బట్టి మందులు కూడా అందివ్వడం జరిగింది. ప్రతి ఒక్క పారిశుద్ధ కార్మికులకు ఒక కిట్ అందజేయడం జరిగింది ఆ కిట్లో వర్షాకాలం దృష్ట్యా రైన్ కోట్, పరిశుభ్రంగా ఉండడానికి సబ్బులు ఇతర వస్తువులు అందించారు. అనంతరం వందలాది మంది పారిశుద్ధ కార్మికులకు భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది ప్రణవ్ గౌడ్, సాయి కృష్ణ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, శివలింగం తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని ఎల్లారం తండాలో నూతన అంగన్వాడి భవనాన్ని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందజేస్తున్న అంగన్వాడీల సేవలను అభినందించారు. అంగన్వాడీల బలోపేతానికి, ఆధునీకరణ దిశగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొంగల శంకర్, పిసిసి డెలికేట్ విట్టల్ రెడ్డి, నాగ్నాథ్, సిడిపిఓ కళావతి, సూపర్వైజర్లు అనిత, వినోద్, అంగన్వాడి టీచర్లు ప్రమీల, రాణి, వీణ, సావిత్రి, శేషాబాయి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల స్వీకరణ

**అక్షర విజేత, మోర్తాడ్ :**

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరం గాను రసాయన శాస్త్రం ఒకటి, కంప్యూటర్ సైన్స్ రెండు , ఇంగ్లీష్ ఒకటి, తెలుగు రెండు సబ్జెక్టులలో బోధించుటకు అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి పెద్దన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలకు వారి బయోడేటా విద్యార్హతలు జతచేసి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈనెల 23న తీసుకోవడం జరుగుతుందని పై సబ్జెక్టుల కొరకు ఇంటర్వ్యూలు నిజామాబాద్ లోని ప్రభుత్వ గిరిరాజ్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com